Required accommodation on Rent
For NCC Govt Office, CSD Canteen and Officer's Mess (Total 10,000 sft approximately)
Ph No.9001995847, 7013691612
Email Id : nccgphqvsp@gmail.com

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 282 విశాఖపట్నం, 26 ఆగస్టు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో జీవీఎల్ తనిఖీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శుక్రవారం ఉదయం బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఉదయం 5.30 గంలకు విశాఖపట్నం రైల్వే స్టేషన్లో పలువురు ప్రయాణికులను మరియు రైల్వే కోచ్ క్లీనింగ్ వర్కర్లను,కూలీలను కలిసి (మిగతా 2లో)

కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు ఘన స్వాగతం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రి ధర్మేంద్ర ప్రధానుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ ఎయిర్ పోర్ట్ లో పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి విజయనగరం జిల్లా, చినమేడపల్లి గ్రామంలో జరుగు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ శంఖుస్థాపన కార్యక్రమానికి ప్రత్యేక హెలికాప్టర్లో ముఖ్యమంత్రి తో కలిసి బయలు దేరి వెళ్లారు.

రూ.834 కోట్లతో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం

విజయనగరం: సాలూరు నియోజకవర్గంలో రూ.834 కోట్లతో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయ నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ మహోత్తర కార్యక్రమంలో కేంద్ర విద్యా, నైపుణ్యాభివృద్ధి & వ్యవస్థాపకత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భాగస్వామ్యమయ్యారు. సాలూరు నియోజకవర్గ పరిధిలోని మెంటాడ మండలం చినమేడపల్లి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి లాంఛనంగా శంకుస్థాపన చేశారు. కేంద్ర మంత్రితో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులకు అంకురార్పణ చేశారు. రూ.834 కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్టును మూడు సంవత్సరాలలో పూర్తి చేసి గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా హెలికాప్టర్ ద్వారా మెంటాడ మండలం చినమేడపల్లి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడ నుంచి దత్తిరాజేరు మండలం మరదాం వద్ద ఏర్పాటు చేసిన సభాస్థలికి నేరుగా హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో విద్యార్థులను, ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

గిరిజన యూనివర్సిటీ మరో మైలురాయి : జిల్లా కలెక్టర్

గిరిజన ప్రాంత ప్రజల ఆకాంక్షలకు అద్దంపడుతూ ఏర్పాటు కాబోతున్న కేంద్రీయ విశ్వ విద్యాలయం మరో మైలురాయి వంటిదని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ అన్నారు. దీని ద్వారా ఇక్కడ యువతకు బంగారు (మిగతా 2లో)

ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఓబులాపురం మైనింగ్ కేసులో ఆమెపై ఉన్న అభియోగాలను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబిఐ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ ఎ.ఎస్.బోపన్న, జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టి శ్రీలక్ష్మికి నోటీసులు జారీ చేసింది. ఆమె ప్రస్తుతం ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఉన్న సమయంలో పరిశ్రమల శాఖ కార్యదర్శిగా ఉన్న శ్రీలక్ష్మి అధికార దుర్వినియోగానికి పాల్పడి అనంతపురం జిల్లాలో ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి 2007లో అక్రమంగా గనులు కేటాయించారంటూ సీబిఐ కేసులు నమోదు చేసింది. సీబిఐ కోర్టులో ఆమెకు వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. సీబిఐ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆమె (మిగతా 2లో)

విశాఖలో బెంగాలీ విద్యార్థిని మృతిపై అనుమానాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో సంచలనం కలిగించిన బెంగాలీ విద్యార్థిని రితి సాహా అనుమానస్పద మృతిపై అనేక అనుమానాలు నెలకొన్నాయి. రితి సాహా అనుమానస్పద వ్యవహారంపై విశాఖ సమాచారమ్ చేసిన పరిశోధనాత్మక కథనాలకు విశాఖ నగర పోలీసులు స్పందించారు. అనుమానాలపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ మీడియా సమావేశం నిర్వహించారు. ఆకాష్ బైజూస్‌లో రితి సాహా నీట్ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతోందనీ, కళాశాల యాజమాన్యమే వాళ్ళింటికి వెళ్లి ఆ అమ్మాయికి నీట్ కోచింగ్ ఇస్తామని విశాఖ తెచ్చారని, బాధ్యత అంతా మాదే అని చెప్పి తెచ్చినట్లు తల్లి తండ్రులు వివరించినట్లు సీపీ తెలిపారు. బెంగాల్ నుంచి వచ్చిన ఆకాష్ బైజూస్ వాళ్ళు ఇంటర్ ఒక కళాశాలలో చేర్పించి, మరో చోట హాస్టల్‌లో చేర్పించి, ఆకాష్ బైజూస్‌లో నీట్ కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు సీపీ. ఆ క్రమంలో జూలై 14 వ తేదీ రాత్రి సాధనా హాస్టల్ టెర్రస్‌పై నుంచి కింద పడిపోయిందనీ, హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు.

ఆకాష్ బైజూస్ నిర్లక్ష్యం వల్లే కుమార్తె హత్యకు గురైందని తల్లితండ్రుల ఫిర్యాదు..

జూలై నెల 14 వ తేదీ రాత్రి 10.30 గంటలకు సాధనా హాస్టల్ 4వ అంతస్తు పై నుంచి రితి సాహా దూకినట్టు అధికారులు చెబుతున్నారు. హాస్టల్ వార్డెన్ సమాచారం మేరకు విశాఖ వచ్చిన తల్లి తండ్రులు తమ కుమార్తె స్థితికి ఆకాష్ బైజూస్ వాళ్ళ నిర్లక్ష్యమే కారణమంటూ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. రితి సాహాది ఆత్మహత్య కాదని, ఆమెపై హత్యాయత్నం జరిగిందని రితి సాహా తండ్రి 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కానీ అలా కేసు నమోదు కాకపోవడంపైనే ఇప్పుడు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అయితే, సరైన సాక్ష్యాలు లేనందునే ఆకాష్ బైజూస్ పై కేసు నమోదు చేయలేదన్నారు సీపీ. దీంతో పోలీస్ విచారణపై అనుమానం వచ్చిన తల్లి తండ్రులు హై కోర్టుకు వెళ్లారు. దీనిపై హైకోర్టు ఒక కమిషన్‌ను నియమించింది. వాళ్లకు అన్ని సాక్ష్యాధారాలు ఇస్తున్నామన్నారు సీపీ త్రివిక్రమ్. అదే సమయంలో ఇందులో ఎవరిని కాపాడాల్సిన అవసరం లేదన్న సీపీ.. 4వ పట్టణ పోలీసులపై వచ్చిన ఆరోపణలపై ఏసీపీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. కలకత్తాలో కేసు నమోదైనట్లు సమాచారం లేదన్న త్రివిక్రమ (మిగతా 2లో)

అక్కడ టీడీపీ డిపాజిట్ గల్లంతవడం ఖాయం!

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పర్యటించే నియోజకవర్గాల్లో ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రావని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు.

యువగళం, ప్రజెక్టుల యాత్ర పేరుతో తండ్రీకొడుకులు తిరిగిన ప్రతి నియోజకవర్గంలోనూ టీడీపీకి డిపాజిట్ గల్లంతవడం ఖాయమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలకు చిడపురుగులై, పిల్ల నోటి దురుసుతనం, అరాచకాలు, హింసను రెచ్చగొట్టే ప్రయత్నాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. బాకా మీడియా పట్టినిటే తప్ప ప్రయోజనం లేదని తేలిపోయిందన్నారు.

అంతకుముందు, నారా లోకేశను ఉద్దేశించి ఓ ట్వీట్ చేశారు. మాట్లాడితే మా తాతగారు ఎన్టీఆర్... అదీ, ఇదీ అంటున్నావని, అసలు పాదయాత్ర ఒకచోట ముగిస్తే మరుసటిరోజు తెల్లారి మరోచోట నుంచి ఎలా మొదలెడుతున్నావో చెప్పాలని ట్వీట్‌లో (మిగతా 2లో)

ఏయూతో యూకే యూనివర్సిటీ ఎంఓయూ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంతో యూకేకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ ద హైలాండ్స్ అండ్ ఐస్‌లాండ్స్ విద్యా అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సౌత్ ఇండియా బ్రిటిష్ కౌన్సిల్ డైరెక్టర్ జనక పుష్పనాథన్, యూకే ఇంటర్నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ కమీషనర్ సనమ్ అరోరా ఈ ఎంఓయూపై సంతకాలు చేసారు. అవగాహన ఒప్పందంలో భాగంగా రెండు యూనివర్సిటీలు విద్యా, ఉద్యోగ అంశాల్లో పరస్పరం సహకారం అందించుకోనున్నాయి. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఈ ఎంఓయూలో భాగంగా ఎంబీఏ, ఎమ్మెస్సు అప్లాయిడ్ డేటా సైన్స్ కోర్సులను రెండు యూనివర్సిటీలు సంయుక్త సహకారంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ (మిగతా 2లో)

జగన్ మాట తప్పి, మడమ తిప్పారని వీఆర్ఏల ఆగ్రహం

విజయవాడ: వీఆర్ఏలకు వేతనం పెంచాలని డిమాండ్‌తో చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తతకు దారి తీసింది. వీఆర్ఏల పోరాటంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. ఉదయం నుంచి ఎక్కడ వారిని అక్కడే పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లు, ప్రైవేటు ఫంక్షన్ హాళ్లకు తరలించారు. అయినా, పోలీసుల ఆంక్షలు చేదిస్తూ అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున వీఆర్ఏలు విజయవాడ చేరుకున్నారు. తమకు కనీస వేతనం ఇవ్వాలని ఆందోళన చేస్తే అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లకు తరలించడం దారుణమని వీఆర్ఏలు మండిపడ్డారు.

వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేతగా తెలంగాణ (మిగతా 2లో)

మిస్టరీగా ఆమె మరణం...?

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖలో కళావతి అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి కలకలం రేపుతోంది. త్రి టౌన్ ఎల్ఐసి క్వార్టర్స్ లో ఇంట్లో విగత జీవిగా మారింది. భర్త ఎల్ఐసీ ఉద్యోగి కాగా.. ఆమెకు ఇద్దరు కొడుకులు ఉన్నారు. పెద్దకొడుకు ఎంబీబీఎస్ విద్యార్థి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కళావతి అనుమానాస్పదంగా ప్రాణాలు కోల్పోయింది. అసలు ఇది హత్యా.. లేదా హత్య చేసి ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నారా? అనే అంశం మిస్టరీగా మారింది. దీనిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

వివాహిత కళావతి అనుమాన సద మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు బాధిత కుటుంబ సభ్యులు. భర్త గురుమూర్తి ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె చనిపోయిందని బావ అంటున్నారని కళావతి సోదరుడు చెబుతున్నాడు. అక్క చనిపోయినట్టు కనీసం సమాచారం ఇవ్వలేదని అంటున్నాడు మృతురాలి సోదరుడు తిరుపతిరావు. ఇరుగుపొరుగువారు సమాచారం ఇచ్చేంత వరకూ చనిపోయినట్టు తెలియదని మృతురాలి సోదరుడు తిరుపతిరావు అంటున్నాడు.

ఇంట్లోకి వచ్చి చూసినప్పటికే..

కళావతి మృతి తనకు షాక్‌కు గురి చేసిందని భర్త గురుమూర్తి అంటున్నాడు. ఏం జరిగిందో తెలియదని చెబుతున్నాడు. తాను డ్యూటీ నుంచి వస్తూ వస్తూ కొడుకును తీసుకుని వచ్చానని, ఇంటికి వచ్చి చూసేసరికి.. ఇంట్లో కళావతి విగత జీవిగా పడి ఉందని (మిగతా 2లో)

హీరో గ్లామర్ క్లాసిక్ విడుదల చేసిన ఆర్టీవో

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హీరో మోటో కార్ నూతనంగా రూపొందించిన హీరో గ్లామర్ క్లాసిక్ హీరో గ్లామర్ యొక్క పాత మోడల్ లో వాహనాన్ని ఈ రోజున కాకినాడ జయరాం ఆటోమొబైల్స్ నందు ఆర్టీవో పీవీ సాయి ప్రసాద్ చేతుల మీదుగా మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా జయరాం హీరో యమ్ డి సాయికృష్ణ మాట్లాడుతూ, ఈ కొత్త వాహనం హీరో గ్లామర్ యొక్క పాత వాహనం యొక్క డిజైన్ లో రూపొందించబడిందన్నారు. ఈ వాహనంలో ఉన్న ప్రత్యేక విశిష్టతలు తెలిచేస్తూ,ఫుల్లీ డిజిటల్ ఇన్స్ట్రుమెంటల్ ప్యానెల్, రియల్ టైం మైలేజ్ ఇండికేటర్, యుఎస్బి చార్జర్, సైడ్ స్టాండ్ ఇంజన్ కట్ ఆఫ్ ఆటో సెల్ టెక్నాలజీ మరియు సీటు యొక్క హైట్ ను కొంచెం తగ్గించి మరియు సీటు యొక్క పొడవును పెంచడం జరిగిందన్నారు. అదే విధంగా ఫ్యూయల్ ట్యాంక్ యొక్క షేప్ ను మార్చి, మోనోకెల్లర్ రూపంగా తీర్చిదిద్దడం అయిందని , ఈ వాహనం పూర్తిగా పాత వాహనాన్ని పోలి ఉండడంతో, కస్టమర్లు ఈ వాహనంపై ఎక్కువ మగ్గుచూపుతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జయరాం హీరో యాజమాన్యం బి జయరాం గోపాల్ ,హీరో మెటోగ్రాఫ్ శ్రీకర్ ,ప్రకాష్ , నిబ్బంది కాకినాడ పట్టణ మెకానిక్స్, ఆటో కన్సల్టెన్సీ మరియు జయరాం ఆటోమొబైల్స్ కస్టమర్స్ పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శనివారం 26-08-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

తిథి : శు. దశమి రా. 07.00
నక్షత్రం : మూల తె. 03.53
వర్జ్యం : ప. 12.35 ల 02.06

కొండగుంటలో చెరువు చేపల వేలంపాట

తిరుపతి జిల్లా గూడూరు మండలం, కొండగుంట గ్రామ చెరువు చేపల వేలంపాట ను, గూడూరు మండలం ఈఓఆర్డీ జితేంద్ర ఆధ్వర్యంలో, పంచాయతీ సర్పంచ్, పంచాయతీ నాయకులు సమక్షంలో నిర్వహించడం జరిగింది. జితేంద్ర మాట్లాడుతూ,ఈరోజు కొండగుంట గ్రామ చెరువు మైనర్ ఇరిగేషన్ చెరువు చేపల వేలంపాట ను, రైతుభరోసా కేంద్రం లో నిర్వహించడం జరిగింది అన్నారు. ఇందులో కొన్ని అంశాలు చర్చించడం జరిగింది అని, అవి వరుసగా,కొండగుంట మైనర్ ఇరిగేషన్ చెరువు వేలంపాట సు ప్రభుత్వం వారు మద్దత్తు ధర 18000రూపాయలు గా నిర్ణయించామని, వేలంపాట లో పాల్గొనే వాళ్ళు 4500రూపాయలు ముందుగా చెల్లించి పాల్గొనాలి అని,చేపలు పట్టు సమయంలో చెరువు కట్ట కు కానీ, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగినా, హెచ్చు పాటదారుడు తగిన బాధ్యత వహించి అతని నుండి రాబట్టబడును,అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అన్నారు. అంతేకాకుండా,వేలంపాట మొత్తం డబ్బులు రెండు రోజులలో చెల్లించాలని, అప్పుడే అతనికి చేపలు పట్టుకొనే హక్కు ఉంటుందని, కొన్ని కారణాలు వలన, లేకపోతే వర్షాలు వచ్చి చెరువు లోకి నీరు చేరి గడువు సమయం 30-06-2024 లోపల చేపలు పట్టలేకపోయిన,గడువు పొడిగించమని కానీ, వేలంపాట దారుడికి కలిగిన నష్టం కి పంచాయతీ కి ఎటువంటి సంబంధం లేదు.ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టం కి పంచాయతీ బాధ్యత వహించదు.చేపలు పట్టే సమయంలో నీరు బయటకు వదులుటా కానీ, రైతులు, పశువులు లకు ఆటంకం కలిగిచకూడదు అన్నారు.చెరువు లో ఎటువంటి విషపూరితమైన రాసాయనాలు కలిపినా, పంచాయతీ వారు చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు వేలంపాట దారుడు పూర్తి బాధ్యత వహించాలి అని తెలియజేసారు. అనంతరం 6మంది వేలంపాట లో పాల్గొని ప్రభుత్వం ధర 18000రూపాయలు నుండి మొదలైన పాట ను, శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి 22,500రూపాయలు కు దక్కించుకున్నారు అని తెలిపారు.వేలంపాట లో పాల్గొన్న మిగతా వారి అడ్వాన్స్ డబ్బులు తిరిగి ఇచ్చేయడం జరిగిందని, హెచ్చు వేలంపాట దారుడు శ్రీధర్ రెడ్డి మొత్తం డబ్బులు చెల్లించి చెరువు లో చేపలు పట్టుకొనే హక్కు పత్రము తీసుకున్నారని తెలిపారు.హెచ్చు వేలంపాట దారుడు అయిన శ్రీధర్ రెడ్డి ఈరోజు నుండే కొండగుంట చెరువు లో చేపలు పట్టుకొనే అధికారం కలిగినట్లు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, నాయకులు వాకాటి మస్తాన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వెంకటేశ్వర్లు యాదవ్, వేలంపాట లో పాల్గొన్న నల్లగర్ల శేషారెడ్డి, బొలిగర్ల కృష్ణయ్య యాదవ్,పాలిచర్ల శ్రీనివాసులు,కోతిపాక సుబ్బారాయయ్య, నీలం సురేష్ తో పాటు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు సుషుమ్న క్రియా యోగ సాధన దీక్షా కార్యక్రమం

ప్రపంచ గురువులు ఆత్మానందమయి అమ్మ రాక

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఈనెల 27వ తేదీన కాకినాడలోని స్థానిక బాలాజీ చెరువు సెంటర్లో ఉన్న టీటీడీ కల్యాణ మండపంలో సాయంత్రం 6 గంటలకు సుషుమ్న క్రియా యోగ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దివ్య బాబాజీ సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్, సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్ అంతర్జాతీయ ఆధ్యాత్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతుందని మేనేజింగ్ ట్రస్టీ ఎస్ ప్రశాంతి, కార్యదర్శి ఎస్ శిరీష దేవి, డాక్టర్ జే కృతి కీర్తి, కే పద్మలు శుక్రవారం స్థానికంగా హొటల్ జయా రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సుషుమ్న క్రియా యోగ దీక్ష కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాత గురువులు ఆత్మానందమయి అమ్మ హాజరై సంపూర్ణ ఆరోగ్య సాధనపై స్వయంగా అనుగ్రహిస్తారన్నారు. ఈ దీక్ష ఈ క్రియా యోగ సాధన వల్ల ఒత్తిడి తట్టుకునే శక్తి, మానసిక ప్రశాంతత, ఆరోగ్య జీవన విధానం, ఉల్లాహం, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. మూడు దశాబ్దాల పాటు సాధన ఆత్మానందమయి అమ్మ చేశారు. ఎన్నో అద్భుతమైన ఫలితాలు ఈ దీక్షలో కలుగుతాయని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రావణమాసం ఎంతో శ్రేష్టమని అందుకే యోగ ధ్యానమును ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు.

ఈ క్రియా యోగ దీక్షా కార్యక్రమానికి నగర ప్రజలతో పాటు అందరూ హాజరు కావాలని ప్రశాంతి, శిరీష దేవి, కృతి కీర్తి, పద్మలు కోరారు. 108 యోగ జ్ఞాన ప్రక్రియలో క్రియా యోగ జ్ఞాన ప్రక్రియ చాలా ప్రత్యేకమైనదని, చాలా తేలికగా సాధన చేసుకున్న అవకాశం ఈ యోగా ధ్యానంలో ఉందన్నారు. 49 తొమ్మిది రోజులు పాటు 49 నిమిషాలు యోగాని నిర్వహిస్తే అనేక ఆరోగ్య, మానసిక ఫలితాలు ఉంటాయని ప్రశాంతి, శిరీష కృతికీర్తి, పద్మలు చెప్పారు. ఈ దీక్ష యోగ ధ్యానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఇంకా ఈ సమావేశంలో జెఎస్ఎన్ మూర్తి, ఎ రామచంద్ర, పి సంజయ్, డి రజనీకాంత్, ఎం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రియాయోగ ధ్యానం పోస్టర్లు ఆవిష్కరించారు.

పాముకాటు మృతుడి కుటుంబానికి బీమా పరిహారం

యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో ఇటీవల పాము కాటుతో మరణించిన విస్రారపు అప్పారావు కుటుంబానికి బీమా పరిహారం అందజేశారు. అప్పారావు. మృతికి నైయస్సార్ ప్రమాద బీమా రూ.5 లక్షలు మంజూరు అయింది. ఈ పరిహారంలో తక్షణసాయంగా రూ. 10 వేలు నగదును మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సిద్ద సుకేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కంటే శ్రీనివాసరావు ఎ చేతుల మీదుగా శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

రాబడి పెంచుకోవడానికి స్థిర విధానాలు

కేంద్రంలో ఎన్డియే ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలనిచ్చాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. గత ప్రభుత్వాలు కూడా ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చినప్పటికీ అవి అస్పష్టంగా ఉండేవన్నారు. ఢిల్లీలో నిర్వహిస్తున్న బీ20 సదస్సులో ఆమె ప్రసంగిస్తూ... కరోనా సమయంలో కూడా సంస్కరణల అమలును ఆపివేయలేదన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థ మనదే అన్నారు. పెట్టుబడుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం జీడీపీ ఫలితాలు త్వరలో వస్తాయని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ లక్ష్మీ పూజలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ కనక మహా లక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగు "శ్రావణలక్ష్మీ ప్రత్యేక పూజలు" నేడు రెండవ శ్రావణ శుక్రవారం శ్రీ అమ్మవారికి విశేషపూజ నిర్వహించారు వేదమంత్రముల మధ్య నాదస్వర సున్నరాల మధ్య ఉ.గం..8.00 ని..లకు పూజలు నిర్వహించారు ఈ పూజలో 396 మంది భక్తులకు పూజలు చేయించుట జరిగినది. స్వయంగా పాల్గొన్న భక్తులకు ఎక్స్ చైర్మన్ శ్రీ వంకాయల సన్యాసిరాజు గారు లక్ష్మీ శ్రా ద్వారా ఇద్దరికి ఆలయ కార్యనిర్వాహణాధికారిణి వారి చేతులుమీదుగా శ్రీ లక్ష్మీదేవి వెండి ప్రతిమ బహూకరించుట జరిగినది.

శ్రావణ మాసం నెలరోజులు (ఆనగా 17-08-2023 నుండి తేది. 15-09-2023) జరిగే ఈ శ్రావణలక్ష్మీ పూజకు అవసరమగు పూజా సామగ్రి అంతయు దేవస్థానం వారే సమకూర్చేదరు ఈ ప్రత్యేక పూజా రుసుము రూ. 400/-లు పూజ అనంతరం ఉభయదాతలకు శేషవస్త్రంగా కండువా, జాకెట్టు ముక్క, రాగి స్థాండు యంత్రం మరియు ప్రసాదం ఇవ్వబడును. కావున భక్తులు పవిత్ర శ్రావణమాసంలో శ్రీ అమ్మవారిని పూజించి, దర్శించ తరించవలసినదిగా కోరడమైనది.

ఈ శ్రావణలక్ష్మీ ప్రత్యేక పూజలు శ్రావణమాసం నెల రోజులు ప్రతి రోజు ఉ..9.00 గంటల నుండి గం.. 10.30 ని..లవరకు మరియు గురు మరియు శుక్రవారంలలో ఉ. గం.. 08.00 ని..ల నుండి 9.00 గం..ల వరకు ఒక బ్యాచ్ మరియు ఉ..9.30 ని..ల నుండి 10.30 ని..ల వరకు రెండవ బ్యాచ్ జరుగును.

పరోక్షముగా పూజ చేయించుకోదలచిన భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎకౌంటు నెం. 060810011006691, IFSC కోడ్ UBIN 0806081కు జమచేస్తూ వారి యొక్క పేరు, గోత్రం మరియు అడ్రస్ వివరములు 8985515989 మొబైల్ నెం.కు వాట్సప్ పంపవలెను. మరియు ఆన్ లైన్ సేవలు/పూజలు టెక్నిట్లు aptemples.ap.gov.in website ద్వారా లభించును.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిణి శ్రీమతి కె. శిరీష, ధర్మకర్తల మండలి ఛైర్మన్ శ్రీమతి కె. సింహాచలం, ధర్మకర్తలు శ్రీమతి బొదిలపాటి సత్య రూపావతి, ఏం. ధనంజయ, ఎస్. సతీష్, వి. మారుతి ప్రసాద్, ఎస్.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో జీవీఎల్ తనిఖీలు

వారి స్థితిగతులపై మరియు వారి పని తీరుపై,సౌకర్యాలపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా స్టేషన్లో పలువురు ప్రయాణీకులు పలు సమస్యలను జీవీఎల్ దృష్టికి తీసుకురాగా వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడుతానని వారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జీవీఎల్ రైల్వేస్టేషన్లో వయోవృద్ధులు మరియు దివ్యాంగుల కోసం నడుపబడుతున్న బ్యాటరీ కార్ వంటి సౌకర్యాల పనితీరును పరిశీలించారు.

రూ.834 కోట్లతో గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం

భవిష్యత్తు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భాగంగా మరడాం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కలెక్టర్ ప్రారంభోపన్యాసం చేశారు. విశ్వ విద్యాలయం ఏర్పాటులో భాగంగా చేపట్టిన భూసేకరణ, ఇతర చర్యల గురించి వివరించారు. 561 ఎకరాల భూమిని యూనివర్శిటీ యాజమాన్యంకు అప్పగించామని గుర్తు చేశారు. 42 నెలల్లో గుర్తించిన ఈ ప్రాంతంలో విశ్వవిద్యాలయ నిర్మాణ పనులు పూర్తి అయిపోతాయని అన్నారు. గిరిజన ప్రాంత ప్రజల కళలు, సంస్కృతి సంప్రదాయాలకు యూనివర్శిటీ చక్కని వేదికగా మారుతుందని పేర్కొన్నారు. విద్య, పరిశోధనలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వలసలు ఆగిపోతాయని, చక్కని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. రూ.834 కోట్లతో నిర్మాణాలు జరుగుతాయని, మొదటి దశలో భాగంగా రూ.420 కోట్లతో కొన్ని పనులు ప్రారంభయ్యాయని చెప్పారు. ఇప్పటికే ఎయిమ భవనాల్లో తాత్కాలిక తరగతులు ప్రారంభమయ్యాయని కలెక్టర్ గుర్తు చేశారు. యూనివర్శిటి నిర్మాణంలో భాగంగా రోడ్లు, తాగునీటి సదుపాయం, విద్యుత్ ఇతర మౌలిక వసతుల కల్పనకు, రైతులకు నష్ట పరిహారం చెల్లింపు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.58.49 కోట్లు వెచ్చిస్తోందని వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలను డిప్యూటీ సీఎం రాజన్నదొర, జిల్లా యంత్రాంగం సత్కరించి బొట్టిలి వీణలను బహూకరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం మరువలేనిది : వీసీ కట్టిమణి

కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం మరువలేనిదని వీసీ కట్టిమణి అన్నారు. సభలో భాగంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా అందుతున్న సహకారం, కేంద్రం నుంచి వస్తున్న సహకారం గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న సమయానికి 561 ఎకరాల భూమిని అప్పగించిందని చెప్పారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయం కోసం పూర్తి సహకారం అందిస్తోందని గుర్తు చేశారు. భూములిచ్చిన రైతులకు సకాలంలో నష్ట పరిహారం చెల్లించి ప్రక్రియను సజావుగా నిర్వహించిందని కితాబిచ్చారు. ఈ ప్రాంతంలో గిరిజన యూనివర్శిటీ రావటం విప్లవాత్మకమైన మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంత విద్యార్థులకు ఇదొక వరమని, మాతృభాషలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు చక్కని అవకాశమని అన్నారు. యూనివర్శిటి ఏర్పాటులో ఈ ప్రాంతంలో విప్లవాత్మకమైన మార్పు వస్తుందని జోస్యం చెప్పారు. అనంతరం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిలను దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు.

కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె. శ్యామలరావు, వీసీ కట్టిమణి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి,ఎస్, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, రఘురాజు, ఎమ్మెల్యేలు అలజంగి జోగారావు, కడుబండి శ్రీనివాసరావు, బొత్స అప్పలనరసయ్య, శంబంగి చిన వెంకట అప్పలనాయుడు, పుష్ప శ్రీవాణి, ఎస్టీ కమిషన్ ఛైర్ పర్సన్ డా.జి.వి.జి. శంకరరావు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టు నోటీసులు

తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. శ్రీలక్ష్మిపై అభియోగాలను కొట్టివేస్తూ గతేడాది నవంబరు 8న హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ తాజాగా సుప్రీంకోర్టులో ఎస్‌లిప్ దాఖలు చేసింది.

విశాఖలో బెంగాలీ విద్యార్థిని మృతిపై అనుమానాలు

వర్మ. వాళ్ళ రాష్ట్రం వాళ్ళు కాబట్టి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ స్పందించి ఉండొచ్చునన్నారు.

రితి సాహ్ మృతి కేసులో అనుమానాలు ఎన్నో..

వెస్ట్ బెంగాల్ మైనర్ బాలిక రితి సాహ్ అనుమానస్పద మృతి కేసులో అనుమానాలు ఎన్నో ఉన్నాయి. పోలీసుల వివరణలో లోపాలు కూడా అనేకం కనిపిస్తున్నాయని బాధితుల ఆరోపణ. బాధితుల ఆరోపణలకి బలం చేకూరేలాగా సీసీ ఫుటేజ్‌తో సహా పలు ఆధారాలు చూపిస్తుండడం విశేషం. టెర్రస్ మీదకి వెళ్ళినప్పుడు ఫ్రాక్ లాంటి ఓ డ్రెస్ వేసుకున్న మైనర్ బాలిక కింద పడిన సమయంలో మరొక డ్రెస్ ఒంటిపై ఉన్నట్టు తల్లితండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతకుముందు రూమ్‌లో విద్యార్థినుల మధ్య ఘర్షణ జరిగిందని, టెర్రస్ పైకి వెళ్ళిన తర్వాత ఏదైనా జరిగి ఉండవచ్చన్నది తల్లి తండ్రుల అనుమానం. ఆ దిశగా ఫిర్యాదు చేసినా అసలు పట్టించుకోలేదన్నది అభ్యంతరం. అందులో చాలా ఇరుకు భవనాల మధ్య పైనుంచి దూకితే అక్కడ పడే అవకాశం లేదని, దీనిపై ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని తల్లి తండ్రులు చెబుతున్నారు. స్థానిక పోలీసులను కళాశాల యాజమాన్యం మేనేజ్ చేసిందని, అందుకే ఇలా వ్యవహరిస్తున్నారంటూ తల్లి తండ్రులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. దాంతో కోర్టు ఒక కమిషన్ ను నియమించి, ఈ నెల 25 లోపు నివేదిక కోరింది. ఇదే అంశాన్ని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దృష్టికి తీసుకెళ్లడంతో విచారణ చేయిస్తామని హామీ ఇచ్చింది.

ఈ మొత్తం వ్యవహారంలో బాధితుల అనుమానాలను నివృత్తి చేయడంలో స్థానిక పోలీసులు విఫలం కావడం, అదే సమయంలో కళాశాల యాజమాన్యానికి సహకరిస్తున్నట్టు అనుమానాలు రావడంతో తల్లి తండ్రులు న్యాయం కోసం హైకోర్టుతో పాటు బెంగాల్ సీఎం ను కలిసినట్టు అర్థం అవుతోంది. దీనిపై సిఎమ్‌కైన దర్యాప్తును ఆశిద్దాం.

అక్కడ టీడీపీ డిపాజిట్ గల్లంతవడం ఖాయం!

ప్రశ్నించారు. నిద్దట్లో ఏమైనా నడిచే అలవాటు ఉందా? అని అడిగారు. భవిష్యత్తులో ఏమి చేస్తావో చెప్పలేవు... నోరు విప్పితే బనియన్లు, కట్ ప్రాయర్లంటావు... కనీసం ప్రజల సమస్యలైనా వినడం నేర్చుకో లోకేశ్ అని ఎద్దేవా చేశారు.

ఏయూతో యూకే యూనివర్సిటీ ఎంఓయూ

విద్యార్థి అయినా ఏయూ సహకారంతో ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చున్నారు. యూకే ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా ఈ ఎంఓయూ ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలను కల్పిచనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షకు, సూచనలకు అనుగుణంగా ఏయూ విద్యార్థులకు ప్రపంచ టాప్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, బేమ గ్లోబల్ సొసైటి సీఈఓ నవిందర్ కెప్లీష్, ఏయూ ఇంటర్నేషనల్ అఫైర్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, ఏయూ మీడియా రిలేషన్స్ డైరెక్టర్ ఆచార్య చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మిస్టరీగా ఆమె మరణం.. అనుమానాలెన్నో..?

చెప్పుకొస్తున్నారు.

పోస్టుమార్టం తర్వాత..

కళావతి మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం పూర్తయ్యాక కళావతి మృతికి గల అసలు కారణాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులు అంటున్నారు. కుటుంబ సభ్యులను విచారిస్తున్నామని, దర్యాప్తు పూర్తయ్యేంత వరకూ కళావతి మృతిపై ఉన్న అనుమానాలు వీడిపోవని తెలిపారు.

విశాఖ సమాచారమ్

శనివారం 26-08-2023

చంద్రయాన్ పయనానికి తణుకు నుండి ఇంధనం

రాకెట్ ఇంధనం చతయారీలో ఇభారత్ ను ఇంతర్జాతీయదేశాల ఇనరసన ఇనగర్వంగా ఇచేర్చిన ఇవైతాళికుడు ఇఆంధ్రాబిల్లా ఇడాక్టర్ ఇముళ్ళపూడి ఇహరిశ్చంద్రప్రసాద్

"ఇస్రో" (Indian Space Research Organisation - ISRO, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ) కు రాకెట్ ఇంధనం సమకూర్చుతున్న భారతదేశంలోనే ఏకైక రాకెట్ ఇంధన తయారీ సంస్థ "ది ఆంధ్రా షుగర్స్"...

ముందుగా "చంద్రుడిపై ఖనిజాలు, ఉపరితల అన్వేషణల" గురించి పరిశోధనలకై ప్రయోగించిన "చంద్రయాన్ - 3" విజయవంతమైన సందర్భంగా "ఇస్రో శాస్త్రవేత్తలకు" అభినందనలు, శుభాకాంక్షలు. అమెరికా, రష్యా, ఫ్రాన్స్" తరువాత ఇస్రో కు రాకెట్ ఇంధనం సమకూర్చుతున్న భారతదేశంలోనే ఏకైక రాకెట్ ఇంధన తయారీ సంస్థ "ది ఆంధ్రా షుగర్స్" . పశ్చిమ గోదావరి జిల్లా, తణుకులో ఇస్రో కు ఇంధనం సమకూర్చిన ఆంధ్రా షుగర్స్ ఉంది.

సాధారణ గ్రామీణ ప్రాంతంలో ఏర్పడిన ఒక వ్యవసాయాధార పరిశ్రమ అత్యాధునిక టెక్నాలజీ రంగంలోనూ తన ముద్రను ఆవిష్కరించడం అంత సులభమైన విషయం కాదు. దేశవ్యాప్తంగా డజన్ల సంఖ్యలో చక్కెర కర్మాగారాలు ఉన్నాయి. అయితే వాటిలో దేనికీ లేని ప్రత్యేకత ఆంధ్రా షుగర్స్

కు ఉంది. రాకెట్ ప్రయోగాలకు అవసరమైన ఇంధనం ఈ ఫ్యాక్టరీలోనే ఉత్పత్తి అవుతోంది. ఆంధ్ర పారిశ్రామిక పితామహుడిగా పేరుగాంచిన ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ స్థాపించిన ఈ ఫ్యాకరి నుంచి మూడు రకాల రాకెట్ ఇంధనాలను తయారు చేస్తుండగా , నాలుగో రకం ఇంధనం తయారీకి కూడా ఇస్రో సహకారంతో ఎఎస్ఎల్ శ్రీకారం చుట్టింది.

ఎటువంటి ఇంధనం వాడతారు.. రాకెట్ ప్రయోగానికి, కౌంట్ డౌన్ ప్రారంభమైన దగ్గర నుంచి ఉపగ్ర హాలను (అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టేంత వరకు వివిధ దశల్లో వివిధ రకాల ఇంధనాలను వాడతారు. ఈ ఫ్యూయల్స్ ఇప్పటివరకు ఘన ద్రవ రూపాల్లో తయారవుతున్నాయి. అన్ సిమ్మెట్రికల్ డిమిథైల్ హైడ్రాజన్స్ ద్రవరూపంలో ఉంటుంది. మొదటి రెండు ఇంధనాలను తణుకు లోని ఏ ఎస్ ఎల్ శాస్త్ర వేత్తలు అభివృద్ధి పరచి వృద్ధి పరచి,ఉత్పత్తి చేస్తుండగా, మూడోరకం ఘన ఇంధనాన్ని ఇస్రో శాస్త్రవేత్తల సహకారంతో తయారు చేస్తున్నారు. ఇప్పటివరకు రాకెట్ ప్రయోగాలకు మూడు రకాల ఇంధనాలను ఉపయోగిస్తున్నారు. కాగా రాకెట్ల తయారీలో ఉపయోగించే క్రయోజెనిక్ ఇంజన్ల కు అవసరమయ్యే లిక్విడ్ పెడ్రోజన్ ఇంధనాన్ని తయారు చేసే పనిలో ఇప్పుడు ఏఎస్ఎల్ నిమగ్నమై ఉంది. . వాయు రూపంలో హైడ్రోజన్ ద్రవ రూపంలో సంకిష్ట పరచడానికి మైనస్ 40 డిగ్రీల సెంటీగ్రేడ్ అవసరం. ఈ ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తున్న దగ్గర నుంచి, రవాణా, నిల్వ ఉపయోగించేంత వరకు ఈ ఉష్ణోగ్రతలోనే లిక్విడ్ హైడ్రోజన్ ను భద్రపరచాల్సి ఉంటుంది.

అవకాశం ఎలా వచ్చిందంటే...

1980 వ దశకంలో ఇస్రో తన అవసరాలకు కావాల్సిన ఇంధనం, ఇతర సాంకేతిక పరిజ్ఞానాన్ని రష్యా నుంచే దిగు మతి చేసుకునేది. అయితే అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ దేశ అంతరిక్ష ప్రయోగా లకు కావాల్సిన పరిజ్ఞానం, ఇంధనాన్ని దేశీయంగానే అభివృద్ధి పరచాలని నిర్ణయించారు. ఆ బాధ్యతలను అప్పటి ఇస్రో ఛైర్మన్ యు.ఎస్.రావుకు అప్పగించారు. ఆయన సూచనమేరకు ఇంధనం తయారీ ప్రాజెక్టును ఆంధ్రా షుగర్స్ కు అప్పగించారు. 1988 జూలై 24వ తేదీన అప్పటి ఉప రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావులు ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ లో రాకెట్ ఇంధన తయారీ ప్లాంట్లను ప్రారంభించారు. అప్పటి నుంచి నిరాటంకంగా తనకు అప్పగించిన బాధ్యత లను ఏ ఎస్ఎల్ నిర్వహిస్తూ వస్తోంది,

అమెరికా, రష్యా, ఫ్రాన్స్ వంటి మూడు దేశాలు మాత్రమే రాకెట్ ఇంధనాన్ని తయారు చేస్తుండగా నాలుగో దేశంగా భారత్ అవతరించింది. కాగా ఇంధన తయారీ బాధ్యతను ఆయా దేశాల్లో ప్రభుత్వాలే స్వయంగా నిర్వహిస్తున్నాయి. రక్షణ శాఖల ఆధీనంలో తయారీ ప్లాంట్లు నుంచి పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నాయి. ప్రపంచంలో మరి కొన్ని ప్రైవేటు సంస్థలు ఇంధనాన్ని తయారు చేస్తున్నప్పటికీ, అవి కూడా ఆయా ప్రభుత్వాలు సూచించిన భద్రతాపరమైన చర్యలకు లోబడే -తయారు చేస్తున్నాయి., ప్రపంచంలో మరికొన్ని ప్రైవైట్ సంస్థలు ఇంధనాన్ని తయారు చేస్తున్నప్పటికీ, అవి కూడా ఆయా ప్రభుత్వాలు సూచించిన భద్రతాపరమైన చర్యలకు లోబడే తయారు చేస్తున్నాయి. కానీ తణుకు లోని ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ కు మాత్రం అందుకు మినహాయింపు ఇచ్చింది. కేవల ఫ్యాక్టరీ తీసుకున్న పటిష్టమైన భద్రతా చర్యలను సమీక్షించిన కేంద్ర ప్ర భుత్వం, ఇస్రో వర్గాలు ఈ మేరకు సంతృప్తి చెంది తమంతట తాముగా ప్రత్యేక భద్రతను ఇక్కడ నియోగించడం లేదు, రాకెట్స్ ఇంధనం తయారీకే ఇస్రో ఎప్పటికప్పుడు సాంకేతికపరమైన సలహాలను, సూచనలనుఅందజేస్తోంది. ఆరు నెలలు లేదా మీదికోసారి ఇస్రో , ఏ ఎస్ ఎల్.వర్గాలు సంయుక్తంగా సమావేశమై సాంకేతిక శాస్త్రీయ అంశాలపై చర్చలు జరుపుతారు. ఇదే సమయంలో ఇంధనంకు ఏ ధరకు విక్రయించాలన్న దానిపైనా ఒక నిర్ణయానికి వస్తారు. ఇక్కడ తయారయ్యే ఫ్యూయెల్ ను కేవలం ఇస్రో కు మాత్రమే సరఫరా చేస్తారు.

నాడు డెలాయిట్ ఉద్యోగి.. నేడు ఐపీఎస్

డీసీపీ హర్షవర్ధన్ మాజీ ఉద్యోగుల ఆనందం సంస్థ కార్యాలయంలో మాట్లాడుతున్న హర్షవర్ధన్

రాయదుర్గం: ఒకప్పుడు ఆ సంస్థలో సాఫ్టవేర్ ఉద్యోగిగా పనిచేశారు. తర్వాత మానేసి ఐపీఎస్ అధికారి అయ్యారు. తాను పనిచేసిన సంస్థ కార్యాలయానికే ముఖ్యఅతిథిగా వచ్చారు.. తోటి ఉద్యోగి ఐపీఎస్ అధికారిగా ప్రత్యక్షమవడంతో ఆయన్ను చూసిన ఉద్యోగులు ఒక్కసారిగా ఆశ్చర్యం, ఆనందంలో మునిగారు. ఉత్సాహంగా ఘన స్వాగతం పలికారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు, ఎస్సీఎస్సీ ఆధ్వర్యంలో గురువారం గచ్చిబౌలిలోని డెలాయిట్ సంస్థ కార్యాలయంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2018 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన డీసీపీ (ట్రాఫిక్-1) హర్షవర్ధన్ హాజరయ్యారు. గతంలో ఆయన అదే సంస్థలో సాఫ్టవేర్ ఇంజనీర్‌గా పనిచేశారు. పాత జ్ఞాపకాలను ఉద్యోగులు నెమరేసుకున్నారు. హర్షవర్ధన్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిర్వహణలో ఐటీ పరిశ్రమ సహకారం అందిస్తాందన్నారు.

సాఫ్టవేర్ ఉద్యోగులు ట్రాఫిక్ వాలంటీర్లుగా సేవలందిస్తూ ఐటీ క్షేత్రాలను సురక్షిత ట్రాఫిక్ జోన్‌లుగా నిలపడంలో కీలకంగా నిలుస్తున్నారని కొనియాడారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ అదనపు డీసీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఏసీపీ రణవీర్‌రెడ్డి, ట్రాఫిక్ శిక్షణ ఇన్‌స్ట్రక్టర్ అప్పలనాయుడు, టిమ్స్, ఎస్సీఎస్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఆత్మీయ వీడ్కోలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం విశాఖ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయనగరం పర్యటన ముగించుకొని ప్రత్యేక హెలికాప్టర్లో తిరిగి మధ్యాహ్నం గం.1.40 ని లకు విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. వారికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడు, పరిశ్రమలు, ఐటీ కమ్యూనికేషన్ శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్, టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎంపీ లు ఎంవివి సత్య నారాయణ, బి.సత్యవతి, డి సి సి బి చైర్మన్ కోలా గురువులు, నెడ్ క్యాప్ చైర్మన్ కే కే రాజు, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి , వంశీ కృష్ణ యాదవ్, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, కన్నబాబు రాజు, వాసుపల్లి గణేష్ కుమార్, అదిప్ రాజు, ఉమా శంకర్ గణేష్, జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున, పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ , జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ఎయిర్ పోర్టుకు చేరుకొని ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.

అనంతరం ముఖ్యమంత్రి గం. 2.45 ని .లకు ప్రత్యేక విమానంలో విజయవాడకు తిరుగు పయనమయ్యారు. ముఖ్యమంత్రి వెంట టిటిడి మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి , ఎమ్మెల్సీ తలశిల రఘురాం , సీఎంఎో జాయింట్ సెక్రటరీ భరత్ గుప్త , సీఎం పీఏ కె.నాగేశ్వరరెడ్డి తదితరులు బయలుదేరి వెళ్లారు.

విజయనగరం జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రిని కలసి సహాయం కోరిన మహిళ

విజయనగరం: జిల్లాల్లో చేపట్టిన పర్యటనల సందర్భంగా పలు రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ తమ కుటుంబ దీనస్థితిని విన్నవించుకొన్న ఎందరో అభాగ్యులకు ఉదారంగా సహాయం అందించి ఆదుకుంటున్న ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం విజయనగరం జిల్లా మెంటాడ మండల పర్యటన సందర్భంగా మానవతా హృదయంతో మరో మహిళకు ఆర్థిక సహాయం అందించారు. విజయనగరం జిల్లా గరివిడి మండలం బిల్లలవలస పంచాయతీ కొండదాడి గ్రామానికి చెందిన కన్నూరు సరస్వతి(34)ది ఒక విషాదగాథ. ఆమె తల్లిదండ్రులు ఇద్దరూ క్యాన్సర్ వ్యాధితోనే మృతి చెందారు. ఆమెకు తన అనుకునే తోబుట్టువులు ఎవరూ లేరు. పైగా గత ఐదేళ్లుగా గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతోంది. ఆమెకు ఎలాంటి జీవనాధారం లేకపోవడంతోపాటు క్యాన్సర్ వ్యాధితో ఆమె పరిస్థితి అగమ్యగోచరంగా తయారై రోజు గడవడమే కష్టంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫించను పొందేందుకు నిబంధనల ప్రకారం అవకాశం లేకపోవడంతో తనకు ప్రభుత్వ పరంగా ఏదైనా సహాయం అందించి తనను ఆదుకోవాలని శుక్రవారం మెంటాడ మండలం చినమేడపల్లిలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంకుస్థాపనం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ ను కోరింది. ఆమె పరిస్థితిని విని చలించిన ముఖ్యమంత్రి తక్షణమే రూ.3 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఆమెకు వెంటనే సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రూ.3 లక్షల మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరుచేస్తూ రెవిన్యూ అధికారులు చెక్కును సిద్ధంచేసి రాష్ట్ర మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా శుక్రవారం సహాయం అందజేశారు. ముఖ్యమంత్రి సహాయంతో తనకు ప్రాణప్రతిష్ట చేశారని కన్నూరు సరస్వతి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సహాయాన్ని జీవితాంతం మరువలేనని, తనకు ముఖ్యమంత్రిని కలిసే అవకాశం కల్పించిన మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలిపింది.

ఈపీఎఫ్ వో సభ్యులకు .... భవిష్యత్తులో మరింత రాబడి!



వడ్డీ రేటు తగ్గిపోయిందని బాధపడుతున్న ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ వో) సభ్యులకు త్వరలో గుడ్ న్యూస్ రానుంది. ఈక్విటీల్లో ఉపసంహరించుకున్న పెట్టుబడులను మళ్లీ ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్ చేయాలని ఈపీఎఫ్ వో భావిస్తోంది. ఇందుకు అనుమతించాలని కేంద్ర ఆర్థిక శాఖ ముందు ఈపీఎఫ్ వో ఓ ప్రతిపాదన కూడా చేసిందన్నది సమాచారం. దీనివల్ల సభ్యుల భవిష్యనిధిపై మరింత రాబడికి అవకాశం కల్పించనుంది.

ఈటీఎఫ్ నుంచి తీసుకున్న పెట్టుబడులను మళ్లీ ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఈపీఎఫ్ వో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఈ ఏడాది మార్చిలోనే అనుమతించడం గమనార్హం. కేంద్ర ఆర్థిక శాఖ మార్గదర్శకాల ప్రకారం ఈక్విటీ, ఈక్విటీ ఆధారిత సాధనాల్లో ఈపీఎఫ్ వో తన మొత్తం నిర్వహణ ఆస్తుల్లో 15 శాతం వరకు పెట్టుబడులు పెట్టొచ్చు. పరిస్థితులకు అనుగుణంగా రోజువారీ ఈటీఎఫ్ పెట్టుబడులను వెనక్కి తీసుకునే ప్రతిపాదన కూడా ఉంది. దీనివల్ల తక్కువ ఆస్థిరతలు, మెరుగైన రాబడులకు అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఈటీఎఫ్ లలో 2015 నుంచి ఈపీఎఫ్ వో 10 శాతం మేర ఇన్వెస్ట్ చేస్తూ వస్తోంది. ఈపీఎఫ్ నిర్వహణలో రూ.12.53 లక్షల కోట్లు ఉన్నాయి.

కౌన్సెలింగ్‌కు పిలిచారని భయంతో సాఫ్టవేర్ ఉద్యోగి ఆత్మహత్య

చిన్నకోడూరు: పోలీసులు కౌన్సెలింగ్‌కు రమ్మనడంతో భయపడిన ఓ యువకుడు చిన్నకోడూరు మండలం రంగనాయకసాగర్ జలాశయంలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై సుభాష్‌గౌడ్ తెలిపిన వివరాలు.. సిద్దిపేట సంజీవయ్యనగర్‌కు చెందిన పుట్ల కిరణ్‌కుమార్(32) హైదరాబాద్‌లో సాఫ్టవేర్ ఉద్యోగి. ఆయనకు గోదావరిఖనికి చెందిన అశ్వినితో రెండు నెలల కిందట వివాహమైంది. పెళ్లయిన నెల నుంచే ఇద్దరి మధ్య గొడవలు తలెత్తాయి. 15 రోజుల కిందట ఎవరికి చెప్పకుండా కిరణ్‌కుమార్ వెళ్లిపోవడంతో నార్సింగి ఠాణాలో మిస్సింగ్ కేసు నమోదైంది. అదే సమయంలో గోదావరిఖని ఠాణాలో అశ్విని తన భర్తపై ఫిర్యాదు చేసింది. పోలీసులు అతన్ని బుధవారం కౌన్సెలింగ్‌కు పిలిచారు. తన మేన బావమరిది నరేందర్‌తో కలిసి రంగనాయకసాగర్ జలాశయానికి వెళ్లారు. నరేందర్ చరవాణి తీసుకొని మాట్లాడుతూ కట్టపై ఇమాంబాద్ రోడ్డు వద్ద కొంత దూరంలో వేచి ఉండాల్సిందిగా కోరాడు. నరేందర్ సుమారు 200 మీటర్ల దూరంలో నిలబడగా, కొద్ది సేపటికి కిరణ్‌కుమార్ కనిపించలేదు. జలాశయంలో, చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదైంది. గురువారం ఉదయం జలాశయంలో మృతదేహం తేలియాడింది. పర్యాటకుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్ట్

అట్లాంటా: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అరెస్టు అయ్యారు. 2020 నాటి అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఫలితాల్లో జోక్యం, కుట్ర తదితర కేసులు ఆయనపై నమోదైన నేపథ్యంలో పోలీసులకు లొంగిపోవాల్సి ఉంది. ఈ మేరకు జార్జియా జైల్ వద్ద పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇప్పటికే ఆయన స్వయంగా ఫుల్టన్ కౌంటీ జైలుకు వెళ్లి లొంగిపోయి రెండు లక్షల డాలర్ల విలువైన బాండ్‌ను సమర్పించి బెయిల్ తీసుకొనేందుకు అట్లాంటా ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ ఫాని విల్లిస్ అనుమతించారు. దీంతో ఆ ప్రక్రియను పూర్తి చేసేందుకు ట్రంప్ జైలుకు వెళ్లారు. ట్రంప్‌పై నమోదైన నాలుగు క్రిమినల్ కేసుల్లో ఇదొకటి. ట్రంప్ జైలులో 20 నిమిషాలు గడిపారు. అనంతరం బెయిల్‌పై బయటకొచ్చారు.

ఇలాంటి కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు తమంతట తాముగా పోలీసులు ఎదుట లొంగిపోయినా దాన్ని అరెస్టు కిందే పరిగణిస్తారు. కొన్ని రోజుల కిందట కూడా 2020 ఎన్నికలకు సంబంధించిన కేసులోనే ట్రంప్ అరెస్టయ్యారు. అయితే, ఈ ఆరోపణలన్నీ అవాస్తవాలని, తాను ఏ తప్పు చేయలేదని ట్రంప్ వెల్లడించారు.

దుర్గాదేవి ఆలయంలో శ్రావణమాస పూజలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలో పి ఎస్ ఆర్ పేట గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో గ్రామస్తులు శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని, ఎంతో వైభవంగా పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. శ్రావణ శుక్రవారం కావడంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎక్కడి దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు కుంకుమ పూజలు చేశారు. స్థానిక పద్మనాభ రాజుపేట, బయ్యవరం ఉభయ గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వెళ్లి పసుపు కుంకుమలతో దుర్గాదేవి అష్టోత్తర నామాలను స్మరిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల తాకిడితో ఆలయం వద్ద ఒక్కసారిగా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం రాత్రి మహిళలు నిర్వహించిన ప్రత్యేక హరి భజనలో ఆలాపించిన భక్తి గీతాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గొన్నాబత్తుల శివ, జెర్రిపోతుల వెంకట్, మొగ్గా బుజ్జి, జెర్రిపోతుల నానాజి, రాయివరపు వెంకట్, కలిగట్ల నానాజి, జెర్రిపోతుల భాస్కరరావు, ఎర్ల జానకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సేవాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

ఒక ప్రత్యేక పద్ధతిలో కాఫీ తాగితే త్వరగా బరువు తగ్గుతారు

అధిక శరీర బరువు తగ్గడానికి, వ్యాయామం, ఆహారం మరియు అనేక ఇతర విషయాలను అనుసరిస్తుంటారు. అయితే చాలా సార్లు ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదు. దాంతో చాలామంది సహనం కోల్పోతారు. కాఫీ తాగడం వల్ల బరువు తగ్గడం సాధ్యమవుతుందని మీకు తెలుసా?

చాలా ఇళ్లలో రోజును ఒక కప్పు వేడి కాఫీతో ప్రారంభిస్తారు. ఉదయాన్నే కెఫీన్ మోతాదు బద్ధకాన్ని పోగొట్టడానికి మరియు శరీరాన్ని ఉత్తేజపరిచేందుకు చాలా సహాయపడుతుంది. కొందరు పాలు మరియు పంచదారతో కాఫీ తాగితే, మరికొందరు చక్కెర లేని కాఫీని ఇష్టపడతారు. అయితే, బరువు తగ్గడానికి, రోజువారీ ఆహారంలో కొన్ని ప్రత్యేకమైన కాఫీలను చేర్చాలి. బరువు అదుపులో ఉండాలంటే ఎలాంటి కాఫీ తాగాలో ఇప్పుడు తెలుసుకుందాం.

దాల్చినచెక్కతో కాఫీ : దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కెఫిన్‌తో కలిపిన యాంటీఆక్సిడెంట్లు జీవక్రియ రేటును పెంచుతాయి మరియు బరువు తగ్గడాన్ని వేగవంతం చేయడంలో సహాయపడతాయి. ఒక కప్పు బ్లాక్ కాఫీలో టీస్పూన్ దాల్చినచెక్క మరియు తేనె కలిపి తీసుకుంటే ఈ ట్రిక్ పనిచేస్తుంది చెప్పండి.

నిమ్మకాయతో కాఫీ : ఒక కప్పు కాఫీలో సగం నిమ్మకాయ రసాన్ని జోడించడం వల్ల బరువు నియంత్రణలో ప్రభావవంతంగా ఉంటుంది. ఈ మిశ్రమంలోని కెఫిన్, సిట్రిక్ యాసిడ్ మరియు విటమిన్ సి జీవక్రియను పెంచడానికి మరియు కొవ్వును కాల్చే హార్మోన్లను సక్రియం చేయడానికి సహాయపడతాయి.

ఒక కప్పు కాఫీలో సగం నిమ్మకాయ రసం మరియు కొద్దిగా దాల్చిన చెక్క పొడిని త్రాగాలి. ఈ పానీయం శరీరం నుండి విషాన్ని తొలగిస్తుంది మరియు త్వరగా బరువు తగ్గిస్తుంది. అంతేకాకుండా, విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఈ పానీయం రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది.

బ్లాక్ కాఫీ : జీవక్రియ రేటును పెంచడంలో బ్లాక్ కాఫీ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కాఫీలో ఉండే కెఫిన్ ఎనర్జీ లెవల్స్‌ను పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాదు, కాఫీలోని క్లోరోజెనిక్ యాసిడ్ కొవ్వును కాల్చే ప్రక్రియను కూడా వేగవంతం చేస్తుంది. బ్లాక్ కాఫీ ప్రభావాన్ని పెంచడానికి చిటికెడు జాజికాయ పొడిని జోడించవచ్చు. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

డార్క్ చాక్లెట్ కాఫీ : డార్క్ చాక్లెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి మరియు మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ రెండు పదార్థాలు కాఫీతో కలిపి జీవక్రియ రేటును పెంచుతాయి మరియు బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఈ కాఫీ తాగడం వల్ల చాలా సేపు కడుపు నిండుగా ఉంటుంది మరియు ఆకలి అనుభూతిని తగ్గిస్తుంది.

ఈ ఆహారపదార్థాలు రక్తంలో కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి



తీవ్రమైన జీవనశైలి మరియు అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వల్ల కొలెస్ట్రాల్ సమస్యలు ఇప్పుడు సర్వసాధారణం. అయితే, కొలెస్ట్రాల్ తప్పనిసరిగా చెడ్డది కాదు. బదులుగా, కొలెస్ట్రాల్ శరీరంలో చాలా ముఖ్యమైన విధులను కలిగి ఉంటుంది. కణాల నిర్మాణంలో కొలెస్ట్రాల్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. నాడీ కణాలను రక్షించడానికి, విటమిన్లు మరియు హార్మోన్లను తయారు చేయడానికి కూడా పనిచేస్తుంది.

కొలెస్ట్రాల్ రెండు రకాలు - LDL మరియు HDL. LDL చెడు కొలెస్ట్రాల్, మరియు HDL మంచి కొలెస్ట్రాల్. రక్తంలో ఎల్‌డిఎల్ స్థాయి పెరిగినప్పుడు, శరీరంలో అన్ని సమస్యలు తలెత్తుతాయి. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉండే స్ట్రోక్ మరియు గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడానికి అనారోగ్యకరమైన ఆహారం ఖచ్చితంగా ఒక కారణం. ప్రతిరోజూ తప్పుడు ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలో సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

ప్రాసెస్ చేసిన మాంసాలు: ప్రాసెస్ చేయబడిన మాంసం సాధారణంగా మాంసం యొక్క కొవ్వు భాగాన్ని మాత్రమే ఉపయోగిస్తుంది. ఇందులో కొలెస్ట్రాల్ మరియు సంతృప్త కొవ్వు చాలా ఎక్కువగా ఉంటుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి ఎక్కువగా ఉన్నవారికి, అలాంటి ఆహారం వారి గుండెకు చాలా హానికరం.

కాల్చిన ఆహారం : కుకీలు మరియు బ్రెడ్ తినడానికి మంచిని అయినప్పటికీ, అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఈ ఆహారాలలో వెన్న మరియు చక్కెర చాలా ఉంటాయి, ఇది మన శరీరానికి ప్రయోజనం కలిగించదు, కానీ హాని చేస్తుంది. ముఖ్యంగా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు ఈ రకమైన ఆహారాన్ని అస్సలు తినకూడదు.

వేయించిన ఆహారం : డీప్ ఫ్రైడ్ ఫుడ్ మన ఆరోగ్యానికి ఖచ్చితంగా మంచిది కాదు. ఇలాంటి ఆహారాలు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇవి శరీరంలో క్యాలరీ స్థాయిని కూడా పెంచుతాయి.

ఫాస్ట్ ఫుడ్ : పరిశోధన ప్రకారం, ఫాస్ట్ ఫుడ్ గుండె జబ్బులు మరియు ఊబకాయంతో సహా అనేక దీర్ఘకాలిక పరిస్థితులకు కారణమవుతుంది. క్రమం తప్పకుండా ఫాస్ట్ ఫుడ్ తినేవారిలో కొలెస్ట్రాల్, శరీరంలో కొవ్వు మరియు మంట ఎక్కువగా ఉంటుంది.

డెజర్ట్ : ఐస్ క్రీం, కేకులు, పేస్ట్రీలలో కొలెస్ట్రాల్, చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు మరియు చాలా కేలరీలు అధికంగా ఉంటాయి. వీటిని ఎక్కువగా తినడం వల్ల బరువు పెరగడంతోపాటు మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

బాదంతో ఎన్నో ప్రయోజనాలు, కొన్ని ప్రమాదాలు



బాదం పప్పుల వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. బాదం పప్పుల్లో శరీరానికి కావలసిన ఎన్నో ప్రోటీన్లు, కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. ఈ కారణంగానే నిత్యం బాదం పప్పులను తినాలని, అప్పుడే ఆరోగ్య సమస్యలు దూరం కావడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే కొందరు మాత్రం బాదం పప్పులను తినకూడదు. తింటే ఆరోగ్య ప్రయోజనాలేమో కానీ సమస్యలు తీవ్రతరం అవుతాయి. ఇంతకీ ఎవరెవరు బాదం పప్పులను తీసుకోకూడదు?

కిడ్నీ స్టోన్స్: బాదం పప్పుల్లోని ఆక్సలేట్ అనే కెమికల్ కిడ్నీ రోగులకు మంచిది కాదు. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు బాదం పప్పులను తింటే సమస్య తీవ్రతరం అవుతుంది.

ఎసిడిటీ: బాదం పప్పుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా గ్యాస్, అజీర్తి వంటి జీర్ణ సమస్యలు నయం అవుతాయి. అయితే ఫైబర్ ఎక్కువగా ఉన్నందున బాదం పప్పులను మరీ అధికంగా తింటే సమస్యలు తగ్గకపోగా తీవ్రతరం అవుతాయి.

అధిక రక్తపోటు: రక్తపోటు సమస్యతో బాధపడేవారు బాదం పప్పులను అసలు తినకూడదు. రక్తపోటును నియంత్రించేందుకు మందులను తీసుకుంటున్నందునే బాదం పప్పులను తీసుకోకూడదు. ఆ మందులు వాడేవారు బాదం తింటే ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి, ఇంకా బీపీ ఎలెవ్స్ పెరుగుతాయి.

బరువు తగ్గాలనుకునేవారు: బాదం పప్పులు అధిక మొత్తంలో క్యాలరీలు, కొవ్వులను కలిగి ఉంటాయి. ఈ కారణంగా బాదం తిన్నవారు బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి బరువు తగ్గాలనుకునేవారు బాదంపప్పుకు దూరంగా ఉండాలి.

యూరిక్ యాసిడ్ పేషెంట్స్ ఇవి తింటే ఇక నొప్పులే ఉండవు

యూరిక్ యాసిడ్ నిరోధించే ఆకులు : యూరిక్ యాసిడ్ అంటే మరేదో కాదు మనిషి రక్తంలో నిల్వ ఉండే ఒక రకమైన మురికి పదార్థం పేరే ఈ యూరిక్ యాసిడ్. మన శరీరంలో ఉండే ప్యూరిన్ అనే ఒక రసాయనం విచ్ఛిన్నం అయినప్పుడు ఈ యూరిక్ యాసిడ్ శరీరంలో ఉత్పత్తి అవుతుంది. అలా ఉత్పత్తి అయిన యూరిక్ యాసిడ్ రక్తంలో అధికం అవడం వల్ల కీళ్లలో స్ఫటికాల రూపంలో పేరుకుపోతుంది. ఇది కీళ్ల నొప్పి, వాపు, మంట వంటి సమస్యలకు దారితీస్తుంది. ఇలాంటి సమస్యలతో బాధపడే వాళ్లు ప్యూరిన్ అధిక మొత్తంలో ఉండే ఆహారానికి దూరంగా ఉండటంతో పాటుగా యూరిక్ యాసిడ్‌ను నియంత్రించే ఆహారాన్ని తీసుకోవాల్సి ఉంటుంది అని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అందుకోసం కొన్ని రకాల ఆకులు బాగా ఉపయోగపడతాయి. అవి ఏంటి అనేది ఇప్పుడు చూద్దాం.

కొత్తిమీర ఆకులు : శరీరంలో యూరిక్ యాసిడ్ ఉత్పత్తి కాకుండా నియంత్రించడంలో కొత్తిమీర ఆకులు ఎంతో సహాయపడతాయి. కొత్తిమీర ఆకులను మిక్సీలో గ్రైండింగ్ చేసుకుని నీటిలో కలిపి తాగితే ప్రయోజనం ఉంటుంది.

కరివేపాకు : కూరల్లో వేసుకునే కరివేపాకును చాలా మంది చాలా లైట్ తీసుకుంటూ ఉంటారు. కానీ ఆరోగ్యానికి అది ఎంతో మేలు చేస్తుంది అనే విషయం అందరికీ తెలియదు. రక్తంలో యూరిక్ యాసిడ్ మొత్తాన్ని తగ్గించడంలో కరివేపాకు కీలక పాత్ర పోషిస్తుంది. కరివేపాకు శరీరంలోని మలినాలను తొలగిస్తుంది. కరివేపాకు రసం తాగినా లేదా నీళ్లో మిశ్రమంలా చేసి తాగినా అది పనిచేస్తుంది.

తమలపాకులు : యూరిక్ యాసిడ్ నియంత్రించడంలో తమలపాకులది కూడా ముఖ్యమైన పాత్రే అనే విషయం మర్చిపోవద్దు. తమలపాకుల రసం మనిషి రక్తంలోని యూరిక్ యాసిడ్ స్ఫటికాలను బయటకు పంపిస్తుంది. ఈ తమలపాకులను అలాగే నమిలి కూడా మింగవచ్చు.

మెంతి ఆకులు : మెంతి ఆకులను అలాగే నమిలి తింటే శరీరంలో యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంటుంది. మెంతి కూర ఆకులతో కూరగాయల తరహాలో కర్రీ చేసుకుని తినొచ్చు. లేదంటే, డిటాక్స్ వాటర్ లేదా డ్రింక్స్ రూపంలో తీసుకోవచ్చు.

తులసి ఆకులు : తులసి ఆకుల గొప్పదనం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. అందుకే ఆయుర్వేదంలో తులసి ఆకులు గురించి ఎంతో గొప్పగా ప్రస్తావించారు. తులసి ఆకులు నమిలే అలవాటు ఉన్నవారికి యూరిక్ యాసిడ్ సమస్య అసలు ఉండనే ఉండదట. అంతే కాదు తులసి ఆకులను తినడం వల్ల అధిక బరువు తగ్గడంతో పాటు మెదడు కూడా ఎంతో చురుకుగా పనిచేస్తుంది.

చింతయేల దండగ .. వేప ఉందిగా అండగా

చర్మ సమస్యల నివారణ కోసం వేప: వర్షాకాలంలో సాధారణంగా వచ్చే చర్మ సమస్యలు దురద, దద్దుర్లు, మొటిమలు. వేప ఆకులు ఈ సమస్యల నుండి మీకు చాలా వరకు ఉపశమనం కలిగిస్తాయి. ఇందుకోసం 12 నుంచి 15 ఆకులను ఒక లీటరు నీటిలో కలిపి అరగంట పాటు మరిగించి సాధారణ నీటిలో కలుపుకుని స్నానం చేస్తే చర్మానికి సంబంధించిన అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తొలగిపోతాయి.

మధుమేహ నివారణగా వేప ఆకు: వేపలో స్టేపనాయిడ్స్, టెర్పెనాయిడ్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. వేపలో రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు ఉన్నాయి. వీటి ఆకులను క్రమం తప్పకుండా తీసుకుంటే రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు గోళ్లు, మొటిమలు మొదలైన అన్ని సమస్యలను నివారిస్తుంది.

ఈస్ట్ సమస్యల దూరం: వేపలో ఉండే యాంటీ ఫంగల్ లక్షణాలు కారణంగా ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్నికాపాడుతుంది. వీటిని నిత్యం తీసుకోవడం వల్ల కడుపులో సులిపురుగుల సమస్య ఉండదు. వేప ఆకులు అసిడిటీ, ఆకలి లేకపోవడం వంటి సమస్యలను కూడా దూరం చేస్తాయి. దీని వినియోగం కారణంగా జీర్ణవ్యవస్థను మెరుగుపరుతుంది.

మొటిమల సమస్యకు: శరీరంలో ఏ ప్రదేశంలోనైనా కురుపుల లేదా మొటిమల సమస్య ఉంటే వేప ఆకులతో పాటు దాని బెరడును రుబ్బి ఆ ప్రదేశంలో రాయాలి. కొద్ది రోజుల్లో ఆ సమస్య తొలగిపోతుంది.

కైరత్ రీతర్ నివారణ కోసం వేప ఆకుల: వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు కాలానుగుణ జబ్బులను నివారిస్తుంది. జ్వరం, వైరల్ ఫీవర్ మొదలైన సమస్యలను తొలగించడంలో వేప సహాయపడుతుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌లో కూడా వేప ఆకులు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి.

శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం: వేపలోని యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శ్వాస సంబంధిత సమస్యలను దూరం చేయడంలో సహాయపడతాయి. దగ్గు, ఊపిరితిత్తులకు సంబంధించిన ఇతర శ్వాసకోశ సమస్యలను కూడా వేప దూరం చేస్తుంది.

ప్రతి రోజూ ఉదయాన్నే ఈ నీటిని తాగండి

ఇటీవలి కాలంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఏలైతే వాకింగ్, జిమ్, యోగా చేస్తున్నారు. ఒక వేళ సమయం లేకపోతే తినే ఆహారాలతోనే ఆరోగ్యంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే చాలా మంది ఉదయాన్నే నీళ్లు తాగడం, అల్పాహారంగా మంచి ఫ్రూట్స్ తీసుకోవడం చేస్తుంటారు. దీనికారణంగా వారి ఆరోగ్యం మెరుగుపడుతుంది.

వాస్తవానికి నేటి ఉరుకులు పరుగుల జీవితంలో చాలా మంది ప్రజలు ఇంటి భోజనానికి దూరం అవుతున్నారు. బయట ఆహారం ఎక్కువగా తీసుకుంటున్నారు. అంటే ప్రాసెస్డ్ ఫుడ్, జంక్ ఫుడ్స్, ఆయిల్ ఫుడ్స్ అధికంగా తింటున్నారు. ఫలితంగా స్థూలకాయం, అధిక బరువు, మధుమేహం వంటి ఇతర సమస్యల బారిన పడుతున్నారు. చెడు జీవనశైలి కారణంగా శరీరంలో వ్యర్థ పదార్థాలు భారీగా పేరుకుపోవడంతో వ్యాధుల నిలయంగా మారుతున్నారు. మరి శరీరంలో ఈ వ్యర్థ పదార్థాలను బయటపంపించే డ్రింక్ గురించి ఇవాళ మనం తెలుసుకుందాం.

ఒక గ్లాస్ గోరువెచ్చని నీటితో రోజును ప్రారంభించాలని ఆయుర్వేదం సూచిస్తుంది. అయితే, ఈ నీళ్లలోనూ వామును కలిపి తాగితే మరింత ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. క్రమ రహిత పీరియడ్స్‌తో ఇబ్బంది పడేవారు వామును మరిగించిన నీటిని ప్రతి రోజూ ఉదయం తాగడం వలన రుతుక్రమం సక్రమంగా జరుగుతుందని చెబుతున్నారు నిపుణులు.

క్రమం తప్పకుండా వామును తిన్నా వాము నీటిని తాగినా అనేక వ్యాధుల నుంచి బయటపడొచ్చని చెబుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు గురికాకుండా ఉండొచ్చని చెబుతున్నారు నిపుణులు. ఇది జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. గ్యాస్, గుండెల్లో మంట, హార్మోన్ల సమస్యతో బాధపడేవారు కూడా ఈ వాము మరిగించిన నీటిని రోజూ తీసుకుంటే ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు.

అధిక బరువు సమస్యతో బాధపడేవారికి స్థూలకాయాన్ని నివారించడంలో వాము నీరు అద్భుతంగా పని చేస్తుందని చెబుతున్నారు నిపుణులు. ఒత్తిడి, బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ సహా అనేక వ్యాధులు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. శరీరంలో అదనపు కొవ్వును కూడా కరిగిస్తుంది. ఇక జలుబు, జ్వరం సమస్య నుంచి కూడా ఇది ఉపశమనం కలిగిస్తుంది. నీటిలో ఒక టీస్పూన్ వామును వేసి మరిగించి ఆ నీటిని తాగితే దగ్గు సమస్య కూడా క్రమంగా తగ్గిపోతుంది.

వాములో థైమోల్, కార్వాక్రోల్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఈ రెండు పదార్థాలు బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వంటి సూక్ష్మజీవులపై పోరాడుతాయి. ఇక ఈ ఏజన్స్‌లో వామును మరిగించిన నీటిని రోజూ ఉదయం తాగడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అన్నకంటే ముఖ్యంగా శరీరంలోని మలినాలు, వ్యర్థ పదార్థాలను బయటకు పంపించేస్తుంది ఈ వాము నీరు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

తలనొప్పి వస్తే వెంటనే ట్యాబ్లెట్స్ వేసుకుంటున్నారా?

నేటి కాలంలో చాలా మంది ప్రతి సమస్యకు మెడిసిన్స్ వాడుతుంటారు. కొంచె సమస్య వస్తే చాలు వెంటనే మెడిసిన్స్ వేసుకుంటారు. ఈ బ్రెడ్ ఈ మధ్య కాలంలో బాగా పెరిగిపోయింది. చిన్నపాటి సమస్య వచ్చినా మందులు వాడుతున్నారు. ఇలాంటి వాటిలో తలనొప్పి ఒకటని చెప్పొచ్చు. తలనొప్పి విషయంలో ఈ పరిస్థితి అధికంగా ఉంటుంది. చాలా మంది తలనొప్పి రాగానే వెంటనే మందులు వేసుకుంటారు. కొందరైతే నిత్యం తమ వెంటే మెడిసిన్స్ ఉంచుకుంటారు. కాస్త నొప్పి రాగానే వెంటనే ఆ ట్యాబ్లెట్ తీసి వేసుకుంటారు. కానీ తలనొప్పి సమస్య తరచుగా వచ్చి ఔషధం వేసుకోవాలంటే నియంత్రణ చేసుకుంటే చెడు ప్రభావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నిరంతరం మెడిసిన్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా నష్టం వాటిల్లుతుంది. ఇది శరీరంలో యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ నుండి కిడ్నీ వరకు సమస్యలను కలిగిస్తుంది. నిరంతరం మందులు వాడడం వల్ల తలలో ఏదైనా తీవ్రమైన సమస్య ఉంటే కూడా సకాలంలో గుర్తించడం సాధ్యం అవదు.

ఆరోగ్య నిపుణుల ప్రకారం తలనొప్పికి 100 కంటే ఎక్కువ కారణాలు ఉన్నాయని చెబుతారు. మెదడులో అనేక రకాల తీవ్రమైన వ్యాధుల కారణంగా కూడా ఈ సమస్య వస్తుంది. ఎవరికైనా తలనొప్పి ఇలాగే కొనసాగితే అది బ్రెయిన్ ట్యూమర్, ఇతర సమస్యల లక్షణం కూడా కావొచ్చు. అలాంటి పరిస్థితిలో ఔషధాలను తీసుకోకుండా ఉండాలి. వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

అనారోగ్యం తెలియదు: మందులు అధికంగా వినియోగించడం వలన తలలో ఏ సమస్య ఉందో తెలియదు. మెదడులో ఏదైనా తీవ్రమైన వ్యాధి ఉంటే అది చివరి దశకు చేరుకుంటుంది. ఇది వ్యాధి చికిత్సను కూడా కష్టం చేస్తుంది. అలాంటి పరిస్థితిని నివారించడానికి తలనొప్పి సమస్యను తేలికగా తీసుకోకుండా, సొంతంగా మందులు తీసుకోకుండా ఉండటం చాలా ముఖ్యం.

మెదడు కణితి కూడా కారణం కావచ్చు : తలనొప్పి సమస్య బ్రెయిన్ ట్యూమర్ లక్షణంగా కూడా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మెదడు కణితిలో, మెదడు చుట్టూ ఉన్న కణాలు అసాధారణ రీతిలో వ్యాప్తి చెందుతాయి. కణితి మెదడు కణజాలం చుట్టూ కూడా సంభవిస్తుంది. బ్రెయిన్ ట్యూమర్

పెరుగుతూనే ఉంటే, సకాలంలో చికిత్స చేయకపోతే, అది మరణానికి కూడా దారి తీస్తుంది. అలాంటి పరిస్థితిలో నిర్లక్ష్యం చేయవద్దు. మీకు తరచూ తలనొప్పి వస్తూంటే, వైద్యుడిని సంప్రదించాలి. వైద్యులు పరీక్షలు చేసి, అవసరమైన చికిత్స అందిస్తారు.

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర-2 ఖరారు

ఢిల్లీ: మొదటి విడత 'భారత్ జోడో యాత్ర'కు అశేష ఆధరణ లభించడంతో కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ మరోసారి యాత్రకు పిలుపునిచ్చారు. అక్టోబర్ 2 నుంచి ఈ మేరకు యాత్ర ప్రారంభం కానుంది.

లద్దాఖ్ పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ మరోసారి దేశం మొత్తం యాత్ర చేయడానికి పూనుకున్నారు. కాంగ్రెస్సు ప్రజల వద్దకు తీసుకుపోవడానికి, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి మరోసారి సమం బిగించారు.

మొదటిసారి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు యాత్ర కొనసాగించారు రాహుల్. రెండోసారి భారత్ జోడో యాత్రలో గుజరాత్ నుంచి మేఘాలయా వరకు పర్యటించనున్నారని సమాచారం. 2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో యాత్ర ప్రాధాన్యత సంతరించుకుంది.

ఎల్ఐసి గోల్డెన్ జూబ్లీ వారి ద్వారా 2డి ఎకో అంబులెన్స్ వితరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎల్.ఐ.సి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ద్వారా లైన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్ నకు మారుతి 2D ECO అంబులెన్స్ వాహనాన్ని ప్రజల ఉపయోగార్థం డొనేట్ చేయడం జరిగింది. ఎల్.ఐ.సి మేనేజింగ్ డైరెక్టర్ MINI IPE మరియు ఎల్.ఐ.సి సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ LK శ్యాంసుందర్ సమక్షంలో జండా ఊపి అంబులెన్స్‌ను ప్రజల ఉపయోగార్థం ప్రారంభించారు. అధునాతన సదుపాయాలతో పాటు, ఆరోగ్య శ్రీ సేవలుకూడా అందుబాటులో ఉన్నాయని మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఐ.సి విశాఖపట్నం డివిజనల్ మేనేజర్ శారదా ప్రసాద్ దాస్ మరియు మార్కెటింగ్ మేనేజర్ బిఎస్ చక్రవర్తి, మేనేజర్ సేల్స్ సుబ్బారావు, లయన్స్ క్యాన్సర్ & జెనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ ప్రసాద్, డాక్టర్ పాత్రో, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ వాహనాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరుతూ ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో ఎల్.ఐ.సి గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ ద్వారా చేస్తామని తెలియజేశారు.

ప్రైవేట్ జాబ్ మేళా వద్దు... ప్రభుత్వ జాబ్ మేళా ముద్దు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): ఐటీడీఏ పరిధిలో సుమారు 64 ప్రభుత్వ శాఖలో సుమారు పదివేల ఉద్యోగాలు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న ప్రభుత్వ శాఖలో ఉద్యోగ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయడానికి గౌరవ గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు చర్య తీసుకోవాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాచిపెంట చిన్నస్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భముగా అరకు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రైవేట్ జాబ్ మేళా వద్దు... ప్రభుత్వ జాబ్ మేళా ముద్దు. అనే అంశంపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన ఐ.టి.ఐ ఆరకులో ప్రైవేట్ జాబ్ మేళా నిర్వహించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరము ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తుందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపెట్టిందని, ఇది చాలా దుర్మార్గము అని అన్నారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో సుమారు 64 ప్రభుత్వ శాఖలో సుమారు పదివేల వివిధ ఉద్యోగ పోస్టులు ఖాళీగా ఉన్నాయి వీటిని తక్షణమే గిరిజన నిరుద్యోగులకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రైవేట్ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. అక్కడ నిరుద్యోగులు ప్రమాదవశాత్తూ మరణించినప్పుడు దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? వారి కుటుంబ బాధ్యత ఎవరిది? గౌరవ గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు. గిరిజన ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు తక్షణమే గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని. గిరిజన ప్రజా ప్రతినిధులు. ప్రభుత్వ శాఖ అధికారులు గిరిజన నిరుద్యోగులపైన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని. కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలంగాణ సోమేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కెట్టి భగత్ రాం, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పొంగి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపరంగి వెంకట్ బాబు, తడ బారికి భీమారావు, బెబార్త త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నేత వైవి సుబ్బారెడ్డిని కలిసిన జాతీయ బిసీ సంక్షేమం నేత పెరిక సురేష్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి, బీసీ నేత పెరిక సురేష్ తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వై వి సుబ్బారెడ్డిని కలిసి జ్యోతిర్లింగాల్లో ప్రత్యేకమైనటు వంటి నేపాల్ దేశం, ఖాట్మాండులోని శ్రీ పశుపతి నాథ్ టెంపుల్ నుండి తీసుకొచ్చిన ప్రసాదాలు అందించారు. అఖిల భారత హిందూ మహాసభ వైస్ ప్రెసిడెంట్ హైదాలో సురేష్ తిరుమలలో ప్రత్యేకమైన టువంటి వసతి గృహాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి అనుమతులు ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న బీసీలకు రాజ్యాధికారంలో 50% వాటాలో భాగంగా మంత్రివర్గంలోనూ నామినేటెడ్ పదవుల్లో నామినేటెడ్ వర్కుల్లో అలాగే మహిళలకు 50 శాతం రాజ్యాధికారం ఇస్తున్నటు వంటి ప్రాధాన్యతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనితీరును అభినందించారు. జాతీయ స్థాయిలో ఈ రకమైన చొరవ బడుగు బలహీన వర్గాలకు ఇచ్చే విధంగా దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తామని బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం ప్రైవేటు బిల్లు పెట్టి 50% పైగా రాజ్యసభ సభ్యులను బీసీలను కల్పించి భవిష్యత్తులో పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టేందుకు ముందడుగు వేసిన పార్టీగా వైఎస్ఆర్సిపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఉన్నారని సీఎం జగన్మోహన్ రెడ్డిని బీసీ నేత సురేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ పాల్గొన్నారు.

రోజుకొక యాపిల్ కాదు ... రోజుకొక జామపండు

సీజన్‌తో సంబంధం లేకుండా అన్ని కాలాల్లోను చాలా తక్కువ ధరలో చాలా విరివిగా లభించే జామ పండులో ఎన్నో పోషకాలు మరియు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. జామకాయ పేదవాడి ఆపిల్‌గా పేరుపడింది. ఆరోగ్యానికి ఈ పండు చాలా మంచిదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పది ఆపిల్స్ తినడం కంటే ఒక్క జామకాయ తినడం బెస్ట్ అంటారు పోషకాహార నిపుణులు చెప్పుతున్నారు.

ఆపిల్‌లో పోలిస్తే జామపండులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. తరుచూ జామకాయలను తింటే శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. కమలా పండుతో పోల్చి చూసినా జామపండులో ఐదు రెట్లు అధికంగా విటమిన్-సి ఉంటుంది. కిలో ఆకుకూరలో కంటే రెండింతల పీచుపదార్థం కిలో జామపండ్లలో లభిస్తుంది. ఇంకా జామలో కొవ్వు, కేలరీలు తక్కువ.

అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహారం. పచ్చిగా, దోరగా, పండుగా ఎలా ఉన్నా చిన్నవారి దగ్గర నుండి పెద్దవారి వరకు అందరూ ఇష్టంగా తినగలిగే కాయ జామకాయ. జామకాయలో విటమిన్‌లు, పీచు, మినరల్స్ సమృద్ధిగా ఉన్నాయి. ఈ కాయల్లోని పీచు కారణంగా కొలెస్ట్రాల్, బిపి తగ్గుతాయి. బరువు తగ్గడానికి జామ చాలా బాగా సహాయపడుతుంది. ఇందులోని కార్బోహైడ్రేట్లు జీర్ణం కావడానికి సమయం పడుతుంది.

దాంతో పొట్ట త్వరగా నిండిపోతుంది. ఆకలి వేయడానికి సమయం పడుతుంది. రోజు ఓ దోర జామపండు తింటే డయబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే డయబెటిస్ ఉన్నవారికి జామకాయ ఒక వరం అని చెప్పాలి. జామకాయతో బ్లడ్‌లోని గ్లూకోజ్ లెవెల్స్‌ను బాగా తగ్గించుకోవచ్చని, ఇన్సులిన్ ఉత్పత్తిని నిరోధించి బ్లడ్ షుగరేను తగ్గిస్తుందని డాక్టర్లు, న్యూట్రిషనిస్ట్ చెప్పున్నారు. పేగుల్లోని అధికంగా ఉన్న మ్యూకస్ పొరను తొలగించి రక్త విరేచనాలు తగ్గిస్తుంది.

మలబద్ధకంతో బాధపడేవారికి, జామకాయలోని అధికంగా ఉండే పీచుపదార్థాల వల్ల ఉపశమనం లభిస్తుంది. జీర్ణ వ్యవస్థను బలంగా చేస్తుంది. అంతేకాక కడుపులోని మలినాలను, అంటు వ్యాధులను కలిగించే సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది. జామపండులో ఉన్న విటమిన్ ఎ, సెలు మనలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇక దంతాల నొప్పికి, గొంతునొప్పి, చిగుళ్ల వ్యాధులను జామకాయలను నమలడం ద్వారా దూరం చేసుకోవచ్చు. పూర్వం జామ పుల్లలతో పళ్లు తోముకునేవారట. దానివలన చిగుళ్లకు సంబంధించిన ఎన్నో సమస్యలు తగ్గుతాయని మన పెద్దలు చెప్పారు.

ఎసిడిటి, కీళ్లనొప్పులు తగ్గించడానికి, థైరాయిడ్ నుంచి రక్షించడానికి కూడా ఇది చక్కగా పనిచేస్తుంది. మెదడు చురుగ్గా పనిచేయడానికి ఉపకరిస్తుంది. జామకాయ జ్యూస్ కాలేయానికి కూడా ఒక మంచి టానిక్‌లాగా పనిచేస్తుంది. జామకాయ శరీరంలో సోడియం, పొటాషియం కంటెంట్ బ్యాలెన్స్ చేస్తూ మెయింటైన్ చేయడం వలన గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

చంద్రాయాన్ మిషన్ ఆపరేషన్ డైరెక్టర్ ఎం శ్రీకాంత్‌కి అభినందనలు



మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ): యావత్ ప్రపంచాన్నే సంభ్రమాశ్చర్యాలతో ముంచి, భారత అధికార ముద్ర అశోక ధర్మచక్రాన్ని చంద్రమండలం పై తొలిసారిగా ముద్రవేసిన చంద్రాయాన్-3 మిషన్ ఆపరేషన్ డైరెక్టర్ ఎం. శ్రీకాంత్ మచిలీపట్టణంలోని నిర్మల హైస్కూల్ విద్యార్థి కావటం రాష్ట్రానికి, ముఖ్యంగా మచిలీపట్టణానికి గర్వకారణం.

ఇస్రో చేపట్టిన ఈ ప్రతిష్టత్మకమైన అత్యంత కీలకమైన మిషన్ ఆపరేషన్ డైరెక్టర్ ఎం. శ్రీకాంత్ సేవలకు గురువారం సాయంత్రం నిర్మల హైస్కూల్‌లో అభినందనలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఇంతటి ప్రక్యాతి తెచ్చిన శ్రీకాంత్ మా స్కూల్ విద్యార్థి కావటం గర్వించదగిన విషయమని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులు ప్రశంసించారు.

చదరంగంలోని 64 గడులు

పద్యం :- పాతగ్రంథాల నుండి

చదరంగం ప్రియుడయిన ఒక రాజు వద్దకు ఒక వేద పండితుడు వచ్చాడు. ఆ పండితుడు అతన్ని ఒక ఘనసన్న చదివి ఆశీర్వదించాడు.

అప్పుడు ఆ రాజుగారు ''ఏమయ్యా! పండితా! ఈ వేదపనసలు ఎవరైనా నేర్చుకుని చదవవచ్చు!

చదరంగం ఆడడానికి సహజమైన తెలివి కావాలి. నాతో కేవలం ఒక 20 ఎత్తులు పూర్తయ్యే వరకు ఆడి నిలువు! అప్పుడు నువ్వడిగిన కోరికను నెరవేర్చుతాను.'' అన్నాడు.

అప్పుడు ఆ పండితుడు ''రాజా! నాకు చదరంగం వస్తుందని కాదు గానీ, మిమ్ములను సంతోషపరచడానికి ఆడతాను'' అంటూ రాజుతో చదరంగం ఆడి 20 ఎత్తులు పూర్తయ్యే వరకు నిలిచాడు.

రాజు గారూ ఆటను చివరి వరకూ కొనసాగిద్దాం! అన్నాడు. కానీ ఆ పండితుడు ''రాజా! ఆటను ఇక్కడితో ఆపడం నాకు క్షేమమూ - గౌరవం కూడా!

రాజు గారితో 20 ఎత్తుల వరకు ఆడగలిగాను అని గొప్పగా చెప్పుకోవచ్చు! '' అంటూ సున్నితంగా తిరస్కరించాడు.

''సరే! పండితా! నీ తెలివిని గుర్తించాను. మాట ఇచ్చినట్లుగా నీ కోరిక నేరవేర్చుతాను. చెప్పు! '' అన్నాడు రాజుగారు.

మహారాజా! చదరంగంలో 64 గడులు ఉంటాయి కదా!

ఒక గడిలో ఒక గింజ -

రెండవ గడికి అంతకు రెట్టింపు రెండు గింజలు -

మూడవ గడికి మళ్లి రెట్టింపు 4 గింజలు -

నాలుగవ గడికి మళ్లి రెట్టింపు 8 గింజలు -

.... ఇలా 64 గడులకు లెక్క వేసి ఆ ధాన్యాన్ని పంపండి చాలు! అదే మహాప్రసాదం.'' అంటూ ఆ పండితుడు వెళ్లిపోయాడు.

రాజు సరే! అని ఆ పని మంత్రికి పురమాయించాడు.

ఆ పండితుని వెంట మంత్రి గారు కూడా వెళ్లి తన ఆస్థాన గణకులతో ఎంత ధాన్యం అవుతుందో విచారించాడు.

తిరిగి వచ్చిన మంత్రితో రాజుగారు "పండితుడడిగాడు కదా .. మొదటి గడిలో ఒక ధాన్యపు గింజ.. రెండవ గడిలో దానికి రెట్టింపు రెండు.. మూడవగడిలో దానికి రెట్టింపు నాలుగు.. తర్వాత8 గింజలు, ఐదవ గడిలో 16 గింజలు..

'అయితే ఏమింది.. చదరంగంలో ఉన్నదంతా 64 గళ్లేగా.. ఇచ్చుకోవలసిందేమో గడికీ గడికీ రెట్టింపు.. వెళ్లి పండితుడు.. గింజలకు గింజలు రెట్టింపు చేసుకు పోయినా ఎన్నివస్తాయి..? ఏదైనా మంచి అగ్రహారం కోరుకుని ఉండాల్సింది..'

'అలా తీసెయ్యకండి మహారాజా !.. ఆ పండితుడేమీ వెర్రిబాగులవాడు కాదు.. '

'ఎందుచేత..?' అన్నాడు రాజుగారు.

'లెక్క కట్టి చూసుకుంటే.. ఆ పండితుడడిగిన ధాన్యపు గింజలు ప్రపంచంలో ఎవరూ ఇవ్వలేరు కనుక..!'

'ఎందుకు..?' ఆశ్చర్యపోతూ అడిగాడు మహారాజు

ఎన్ని ధాన్యపు గింజలో మన గణకులు గంటలకొద్ది లెక్కించి చెప్పిన సంఖ్యను ఆ పండితుడు వేదగణితం ద్వారా క్షణంలో చెప్పేసాడు మహారాజా ! అంతే కాదు దాన్ని సులువుగా గుర్తుంచుకునే విధంగా ఆశువుగా ఒక చంపకమాల పద్యం కూడా చెప్పాడు.

'అలాగా.. ఏమిటా పద్యం..?'

'ఇదుగో.. వినండి మహారాజా !'

శర శశి షట్కు చంద్ర శర
సాయక రంధ్ర వియత్ నగాగ్ని భూ
ధర గగనాఖ్ఖి వేదగిరి
తర్క పయోనిధి పద్మజాస్య కుం
జర తుహినాంశు సంఖ్యకు ని
జంబగు తచ్చతురంగ గేహ
విస్తర మగు రెట్టికగు
సంకలితంబు జగత్ప్రసిద్ధిగన్

పద్యం విన్న మహారాజు 'దీన్లో తేలిన లెక్కెక్కడుంది..? అంతా బాణాలూ, చంద్రులూ, ఆకాశం, అంబుధి,కొండలు తప్ప.'

'అదే మహారాజా ! మనదేశ పండితుల మేధ.. సంక్షిప్తంగా అల్పాక్షరములతో అనల్పార్థ సాధకరుగా ప్రజ్వరిల్లిన మేధాశక్తి అది..'

'సరే సరే.. విప్పి చెప్పు..'



'ఈ పద్యంలో లెక్కచిక్కు విడిపోవాలంటే మనపూర్వుల సంఖ్యా గణన పద్ధతి తెలియాలి. వారు ఒక్కొక్క అంకెకు విశ్వంలో విరాజిల్లే ప్రకృతి శక్తులను సంకేతాలుగా ఏర్పాటు చేసుకున్నారు.

ఈ పద్యంలో శర, సాయక, - అనే పదాలకు అర్థం బాణాలు అని. (మన్మథుని పంచ సాయకములు) ఇక్కడ ఆ రెండు పదాలు 5 సంఖ్యను సూచిస్తాయి; గగన, వియత్ - 0 (ఆకాశం గగనం శూన్యం); శశి, చంద్ర, తుహినాంశు -1 (చంద్రుడొకడే భూమికి); షట్కము - 6, రంధ్ర - 9 (నవరంధ్రాలు); నగ, గిరి, భూధర - 7, అగ్ని - 3 (మూడగ్నులు గార్హపత్యాగ్ని, దక్షిణాగ్ని, ఆహవనీయాగ్ని); అబ్ధి, పయోనిధి - 4, వేద -4 (చతుర్వేదములు); తర్క - 6 (షట్ తర్కప్రమాణాలు, 'ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన,శబ్ద, అర్థాపత్తి, అనుపలబ్ధి'); పద్మజాస్య - 4 (పద్మజుడు బ్రహ్మ, చతుర్ముఖుడు); కుంజర - 8 (అష్ట దిగ్గజములు).

ఇవీ ఇందులోని అంకెలసంకేతాలు. ఇప్పుడు ఇవి ఆయా పదాల దగ్గర పెట్టుకుని చూస్తే..'

శర శశి షట్కు చంద్ర శర
5 1 6 1 5
సాయక రంధ్ర వియత్ నగాగ్ని భూ
5 9 0 7 3
ధర గగనాఖ్ఖి వేద గిరి
7 0 4 4 7
తర్క పయోనిధి పద్మజాస్య కుం
6 4 4
జర తుహినాంశు సంఖ్యకు ని
8 1
జంబగు తచ్చతురంగ గేహ
విస్తర మగు రెట్టికగు సంకలితంబు

జగత్ప్రసిద్ధిగన్.

అంకెలు లెక్కించెటప్పుడు మనపూర్వీకుల సాంప్రదాయ సూత్రం .. 'అంకానాం వామతో గతిః' -

కుడినుంచి ఎడమకు చేర్చి చదువుకోవాలి..

అలా చేస్తే చివరగా తేలిన సంఖ్య.

1,84,46,74,40,73,70,95,51,615

ఒకకోటి 84లక్షల 46వేల 74కోట్ల 40 లక్షల73 వేల 70కోట్ల 95 లక్షల 51వేల 615 ఇంత పెద్ద సంఖ్యను పిలవడమే కష్టం. ఇక ఇంతటి ధాన్యాన్ని నిలవచేయాలి అంటే, ఒక ఘనమీటరు విస్తృతి గల గాదెలో దాదాపు ఒకటిన్నర కోటి గింజలు దాచవచ్చు అని అంచనా వేసుకుంటే,

4మీటర్ల ఎత్తు 10 మీటర్ల నిడివిగల గాదెలు దాదాపుగా 12,000 ఘన కిలోమీటర్లు విస్తీర్ణం కావాలి.

పేర్చుకుంటూ వెళితే 300,000,000-ముప్పై కోట్ల కిలోమీటర్లు. అంటే భూమికి సూర్యునికి ఉన్నదూరానికి రెట్టింపు.

పాసీ లెక్కపెట్టడానికి ఎంత సమయం పడుతుందో అంటే

సెకనుకు ఒక్కగింజగా లెక్కించితే అన్నీ లెక్కించటానికయ్యేని 58,495 కోట్ల సంవత్సరాలు.

అదీ సంగతి

వేదపండితులతో వేళాకోళం తగదు మహారాజా! నిజానికి అతడు చదివిన ఘనపనస కూడా లెక్కలకు, ధారణ శక్తికి సంబంధించినదే! ఎంతో ధారణ శక్తి - పాండిత్యం - సాధన ఉంటేకానీ ఘనాపాటి కాలేరు. అతడు ప్రేమగా ఆశీర్వదించడానికి వస్తే అతని వేదవిద్యను కించపరిచారు. ఇప్పుడు ఏం చేయడం ? మాట తప్పిన దోషం సంక్రమిస్తుంది.

అది విన్న మహారాజు సిగ్గుపడ్డాడు. అతని పూర్వీకుల నుండి ఎవ్వరు కూడా ఇప్పటివరకు మాట తప్పలేదు.

ఏం చేసి ఈ దోషం నుండి తప్పించుకోవాలో ఆ పండితుడినే అడుగుదాము. అని ఆ పండితున్ని పిలిపించి క్షమించుమంటూ వాగ్దాన భంగ దోషం అంటకుండా ఏం చేయాలో చెప్పుమన్నాడు.

ఆ పండితుడు "రాజా ! ఈ లోకంలో ఆవుకు విలువ కట్టలేము. ధాన్యం బదులుగా ఆవును ఇవ్వండి చాలు !" అని ఆ రాజును వాగ్దాన భంగ దోషం నుండి తప్పించాడు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా సూరిశెట్టి రమణ అప్పారావు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైసిపి అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సూరిశెట్టి రమణ అప్పారావు పార్టీ అధిష్టానం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది . ఈ సందర్భగా రామన్న అప్పారావు మాట్లాడుతూ రానున్నఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసినా, ఎన్ని కుయుక్తులు పన్నినా, జగన్ మోహన్ రెడ్డిని ఢీకొనే శక్తి ఎవరికీ లేదని అన్నారు. నవరత్నాలనే అస్త్రాలుతో పాటు,ఆరోగ్యశ్రీ,అమ్మవడి,నాడు నేడు, ఆసరా, ఫీజు రీయింబర్స్మెంట్, డ్వాక్రా రుణమాఫీ, రైతుభరోసా లాంటి 126 అస్త్రాలుతో ఏ పార్టీలతో నైనా ఢీ కొట్టి విజయం సాధించగల అభినవ సవ్యసాచి జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు.

దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను విద్య, వైజ్ఞానిక రంగాల్లో అగ్రగామిగా చేయడమే కాకుండా, జిల్లాకొక మెడికల్ కాలేజి, మండలానికి ఒక పబ్లిక్ హెల్త్ కేర్ సెంటర్లను నిర్మించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు . కరోనా లో ప్రపంచ మంతా తల్లడిల్లు తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ లో యింటి తలుపు తట్టి సహాయ సహకారాలు, అందించి ఉన్నారని సూరిశెట్టి అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వం మరలవైఎస్సార్ సీపీదే నన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శిగా తన సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం ప్రేమించిన జగన్మోహనెడ్డి, వై.వి సుబ్బారెడ్డి, గుడివాడ అమర్ నాథ్, డాక్టర్ బి.వి సత్య వతమ్మ ,బొడ్డేడ ప్రసాద్ లకు రమణ అప్పారావు కృతజ్ఞతలు తెలిపారు.

అక్టోబరు నెలాఖరు నాటికి భవన నిర్మాణాలు పూర్తి చేయండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలను త్వరితిగతిన నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశించారు. ఆయన కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో అరుకు నియోజక వర్గంలో జరుగుతున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడీ భవన నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్తతా భవన నిర్మాణాలు ప్రాధాన్యేతర పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు అప్పగించి సెప్టెంబరు నెలాఖరు నాటికి కొన్ని, అక్టోబరు నెలాఖరు నాటికి కొన్ని భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రాధాన్యేతర పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణపు పనులు అప్పగించి వేగంగా పూర్తి చేయాలని అరకు గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇని ఆదేశించారు. ప్రాధాన్యేతర పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు భవన నిర్మాణాలు చేయడానికి ముందుకు రాకపోతే ప్రాధాన్యేతర పనులు బిల్లులు నిలుపుదల చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రాధాన్యతా భవన నిర్మాణాలు పూర్తి చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించడానికి చర్యలు చేపడతామన్నారు. ప్రాధాన్యతా భవన నిర్మాణాలు చేపట్టి మధ్యలో పనులు నిలిపేసిన కాంట్రాక్టర్లకు భవిష్యత్తులో పనులు ఇవ్వమని, అటువంటి కాంట్రాక్టర్లను హిట్‌లిస్టులో పెడతామన్నారు. పూర్తి చేసిన పనులకు ఎప్పటిప్పుడు బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు.

ఇంజనీరింగ్ అధికారులు ప్రాధాన్యతా భవన నిర్మాణాలు పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. భవన నిర్మాణాలలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సేవలను వినియోగించాలని చెప్పారు. సిమెంటు, ఇసుక కొరత లేకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు. భవన నిర్మాణాలకు అడ్వాన్సులు తీసుకున్న కాంట్రాక్టర్లు పనులు చేయకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఇ ఇ టి.కొండయ్య పడాల్,పి ఐ యు ఇ ఇ కె.లావణ్య కుమార్, డి.ఇ. రామం ఎ ఈ ఈలు తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ శంకుస్థాపన

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో శనివారం ఉదయం 11:11గంటలకు సంతబయలు వద్ద శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయం పునర్నిర్మాణానికి ప్రముఖ సిద్ధాంతి శ్రీమాన్ రేజేటి రామాచార్యులు (రాంబాబు) ఆధ్వర్యంలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాస్ దంపతులు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు లక్ష్మి దంపతులు,మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు లక్ష్మి దంపతులు,వైస్ సర్పంచ్ బందారు రామారావు లక్ష్మి దంపతులు చే శంఖుస్థాపన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు, యువజనులు పంచాయతీ కార్యవర్గ సభ్యులు అందరూ ఉదయం 10 గంటలకు ఆలయం వద్దకు చేరుకొని శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొని శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

అజెండా కూడా చదవకుండానే మమ అనిపించిన కౌన్సిల్ సమావేశం

10 నిమిషాలు సమయం.. 8 మంది సభ్యులు హాజరు

ప్రధాన సమావేశం కన్నా షాడో సమావేశానికే ప్రాధాన్యత

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపల్ సాధారణ సమావేశం యలమంచిలి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ పిల్లా రమకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమాకుమారి మాట్లాడుతూ మంజూరు కాబడిన టిడ్కో గృహాల లబ్ధిదారులకు డబ్బులను వచ్చే వారం నుంచి చెల్లిస్తామని అటువంటి లబ్ధిదారులు వారి బ్యాంక్ పాస్ పుస్తకాలను తప్పకుండా తీసుకురావాలని తమ పరిధిలో గల లబ్ధిదారులకు చెప్పాలని కౌన్సిల్లకు సూచించారు.సమావేశం కనీసం అజెండా కూడా చదవకుండా కేవలం 3 నిమిషాలు నుంచి 10 నిమిషాలలో ముగియడంతో అక్కడున్న వారిని ఆశ్చర్యానికి గురయ్యారు.గ్రామ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పూజా కనుక అందరూ మార్కెట్ కు వెళ్లే హడావుడిలో ఉంటారంటూనే ఉదయం ఎలాగూ షాడో సమావేశంలో అజెండా అంశాలన్నీ కౌన్సిలర్లతో చర్చించుకున్నామంటూ సాయంత్రం నిర్దేశించిన సమయం కంటే 30 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైన కౌన్సిల్ సమావేశాన్ని కేవలం 3 నుంచి 5 నిమిషాలలో ముగించారు.ఇదే విషయాన్ని మున్సిపల్ కార్యాలయంలో ఒక విలేఖరి ఒక మున్సిపల్ అధికారితో చర్చించగా పూర్వం ఇలాగే జరిగేదని ఇప్పటిలా సమావేశంలో గొడవలు ఉండేవి కావని, మరలా ఇన్నాళ్లకు పూర్వం రోజులు గుర్తొచ్చాయన్నారు.

ప్రశ్నించే గొంతులు ముగబోయినట్టేనా?

మున్సిపల్ సమావేశం అంటే అధికారులకు ఒక టెన్షన్. కౌన్సిల్ సమావేశంలో అధికారులు అజెండా చదువుతున్నప్పుడు మున్సిపల్ వైస్ చైర్మన్ అరేపు గుప్తా పలు ప్రశ్నలు సంధించేవారు.అలాంటి వ్యక్తి కూడా గురువారం జరిగిన సమావేశంలో స్తబ్దతగా ఉండిపోవడానికి కారణం ఏమై ఉంటుందని అక్కడున్న కొంతమంది గుసగుసలాడుకున్నారు.ఇంకో కౌన్సిలర్ మరణీశ్వరావు కూడా తనదైన శైలిలో అజెండాలో పలు అంశాలపై అధికారులను ప్రశ్నించేవారు. అతను ఏకంగా సమావేశం అయ్యాక వచ్చారు.

ముఖ్య సమావేశం నిర్వహించడానికి సమయం లేదన్న ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ చాంబర్ లో మటుకు ఎక్కువ సమయం ఉండి కొన్ని కల్వర్టు సమస్యలపై చర్చించారు.

ఈ సమావేశంలో ఇంచార్జ్ కమీషనర్ కె.వీరయ్య, కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది, వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సంతోషి అమ్మవారికి ప్రత్యేక పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా గవరపాలెం లో వెలసిన శ్రీ సంతోషిమాత అమ్మవారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కరుణ కటాక్ష వీక్షణాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 81 పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు, ఆలయ ఈవో అదినారాయణ, కొణతాల భాస్కర్, విల్లూరి ప్రసాద్, పి ఎస్ కే నాయుడు, పెతకంశెట్టి గోపి, కొణతాల గోవింద్, కొణతాల పరదేశి నాయుడు, పెతకంశెట్టి శ్రీనివాస్, మల్ల రామకృష్ణ,ముళి రమణబాబు, ఓమాల కాశి, డీజే నాయుడు కోటిపల్లి శ్రీను, కర్రి ఉమా ఎస్ ఎం వెంకట్రావుబుద్ద శేఖరు, వజ్రపు రామకృష్ణ. దాడి సతీష్ పాల్గొన్నారు.

దిన్ బాబు సమక్షంలో వైసిపి నుంచి టీడీపీలోకి 10 కుటుంబాలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలి నియోజకవర్గము రాంబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వసంతరావు దిన్ బాబు సమక్షంలో రాంబిల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వైసీపీకి చెందిన మాజీ వార్డ్ మెంబర్ కారి లక్ష్మి ,కొవిరి రవి కొవిరి గోపి ,కోవిరి రమణ, చింతకాయల జగన్ లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి వసంతవాడ దిన్ బాబు స్వయంగా తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దిన్ బాబు మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో టీడీపీ బలంగా ముందుకు వెళుతుందని,దానిని దృష్టిలో పెట్టుకొని ఏ పార్టీ వారైనా తమ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చితే సాదరంగా ఆహ్వానిస్తామన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసే బాధ్యత తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మత్స్యకార కుటుంబాలకు ఎస్ ఎ ఓ బి సమస్యలపై న్యాయంచేసింది తెలుగు దేశం పార్టీయేనన్నారు. వైసిపి రాక్షసపాలన నుండి విముక్తి పొందాలంటే వచ్చే ఎన్నికల్లో కష్టించి పనిచేసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా అధికారం కట్టబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, టీడీపీ మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజలలో ప్రతి గ్రామంలోనూ మంచి స్పందన ఉందని , టీడీపీ పై అభిమానం పెరుగుతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు .ఈ కార్యక్రమంలో వాడ నరసాపురం ఎంపీటీసీ సోహెచ్ దేవుడు ,గ్రామశాఖ అధ్యక్షులు కోదా క్రీను, మాజీ సర్పంచ్ కొవిరి నూరిబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ సూరాడ అప్పలరాజు, స్కూల్ చైర్మన్ ఆనంద్,రమణ ఎర్రయ్య, రాంబాబు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్,క్లస్టర్ ఇంచార్జ్ సత్య నారాయణ మాజీ ఎంపీటీసీ ప్రసాద్ మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, యూనిట్ ఇంచార్జ్ లు అంగా రవి ఆదిరెడ్డి నాగేష్ నాయకులు పాల్గొన్నారు.

రీ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ :జిల్లా కలెక్టర్



కాకినాడ, (విశాఖ సమాచారమ్): భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకానికి సంబంధించి సరిహద్దు రాళ్లను వేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర భూ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్.. సర్వే సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలిసి విజయవాడ సీసీఎల్ఎ కార్యాలయంలో నుంచి రీ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, సర్వే అధికారులతో కలిసి హాజరయ్యారు. రెండో దశ రీసర్వే పనులు, సరిహద్దు రాళ్లు వేసే ప్రక్రియ, మ్యుటేషన్, ఫైనల్ అర్వోఓఆర్ తదితర అంశాలపై సీసీఎల్ఎ అధికారులు..జిల్లా కలెక్టర్లతో చర్చించి పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే లక్ష్యాలు నెరవేరే విధంగా క్షేత్రస్థాయి రెవిన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం రెండో దశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 112 గ్రామాల్లో సర్వే పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే 77 గ్రామాల్లో ఫైనల్ అర్వోఆర్ పనులు పూర్తి చేయడం జరిగిందని.. వివిధ దశల్లో ఉన్న మిగిలిన గ్రామాల్లో కూడా సర్వే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా సర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లు వేసే ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం చేసి రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోపు పూర్తిచేసేందుకు కృషిచేయాలని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. సమావేశంలో ఏడీ సర్వే బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఏయూలో "ఇండియా ఆన్ ద మూన్"

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ' ఇండియా ఆన్ ద మూన్' పేరిట నిర్వహించిన జాతీయ జెండా ఆవరిష్కరణ ర్యాలీ అట్టహాసంగా జరిగింది. ఇటీవల మూన్‌పై చంద్రయాన్-3 అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారంఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని 400 అడుగుల జాతీయ జెండా ర్యాలీని ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆవరణం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా మూన్ మిషన్ విజయవంతం కావడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఎమ్మెస్సీ ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన పూర్వవిద్యార్థి ఈ మిషన్‌కు ప్రాతినిధ్య వహించడం ఏయూకు గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తితో ఏయూతో పాటు దేశ యువత ఆకాశమే హద్దుగా రాణించాలని పిలుపునిచ్చారు. విశ్వగురువుగా భారతదేశాన్ని నిలపాలని ఆకాంక్షిస్తున్న దేశ ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిల ఆకాంక్షకు అనుగుణంగా యువత లక్ష్యాలను ఏర్పరచుకొని అడ్డుతూలు సృష్టించాలన్నారు. అనంతరం ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏయూ హెలిప్యాడ్ గ్రౌండ్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శశభూషణ్‌రావు, ఆచార్య విశ్వేశ్వరరావు, ఆచార్య డీఏ నాయుడు, ఆచార్య శోభశ్రీ, ఆచార్య వెంకటరావు, ఆచార్య షారోన్ రాజు, ఆచార్య పల్లవి, ఆచార్య యుగంధర్, ఆచార్య ఇమ్మానియేల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ లో సెప్టెంబర్15,16 తేదీలలో వాయు సేవలో వాయిద్య కార ఎంపిక

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సెప్టెంబర్ నెల 15, 16 తేదీలలో సికింద్రాబాద్ బేగంపేట లో భారత వాయుసేనలో ఎయిర్ మన్ సెలక్షన్ సెంటర్లో ఆగ్నిపథ్ వాయు-వాయిద్యకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు రిక్రూట్మెంట్ అధికారి కమాండింగ్ ఆఫీసర్ గురుప్రీత్ అత్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, లక్షద్వీప్, పాండిచ్చేరి ప్రాంతాల వారు పాల్గొనవచ్చు అన్నారు. అభ్యర్థులు శరీర దారుఢ్యం కలిగి, ఫ్లూట్, క్లారినెట్, సాక్సోఫోన్, కీబోర్డు, ఆర్గాన్, పియానో, గిటార్, వయోలిన్, క్లాసికల్ ఇన్స్ట్రుమెంట్ మొదలైన వాటిలో డిప్లమా లేదా డిగ్రీ కలిగి ఉండాలన్నారు. 162 సెం.మీ. పొడవు, పొడవుకు తగిన బరువు, ఛాతి 5 సెం.మీ. విస్తరించగలగాలని స్పష్టమైన కనుచూపు ఉండాలన్నారు. విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలు పై ప్రాంతాలలో ఉన్న కళాశాలలవి ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. మరిన్ని వివరాలకు https.// agnipathvayu.cdac.in/AV వెబ్ సైట్ లో చూడాలన్నారు.

ఆధునీకరించిన ప్లేస్‌మెంట్ సెల్ ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో ఆధునీకరించిన ప్లేస్‌మెంట్ సెల్ ను

వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి శుక్రవారం విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. 1983-87 ఇంజినీరింగ్ కళాశాల పూర్వవిద్యార్థుల ఆర్థిక సహకారంతో ఈ ప్లేస్‌మెంట్ సెల్‌ను ఆధునీకరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగల కల్పనలో ప్లేస్‌మెంట్ సెల్ మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ జీఆర్ మూర్తితో పాటు ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్లకు పలు సూచనలు చేశారు. ప్లేస్‌మెంట్ సెల్ ఆధునీకరణకు సహకరించిన పూర్వవిద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.నమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శిశిభూషణ్‌రావు, ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ జీఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

50 వేల కోట్లు దాటిన బజాజ్ ఫైనాన్స్ ఫిక్సిడ్ డిపాజిట్లు

జూన్ 30,2023 నాటికి సంఘటిత రుణాల్లో డిపాజిట్లు 21 శాతం, స్వతంత్ర రుణాల్లో 28 శాతం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో అగ్రశ్రేణి వైవిధ్యభరితమైన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల్లో ఒకటైన బజాజ్ ఫిన్‌సర్వ్ లో భాగమైన బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తమ ఫిక్స్ డ్ డిపాజిట్ల ఖాతా రూ. 50,000 కోట్ల మైలురాయిని దాటినట్టు బజాజ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఫిక్స్ డ్ డిపాజిట్స్, ఏఎంసీ, ఇన్వెస్ట్ మెంట్స్ సమన్ సిక్కా తెలిపారు. బజాజ్ ఫైనాన్స్ కు అయిదు లక్షల మందికి పైగా వినియోగదారులు ఉన్నారన్నారు. ప్రతి డిపాజిటర్ 2.87 డిపాజిట్లను, మొత్తంగా 14 లక్షల డిపాజిట్లను కలిగి ఉన్నామన్నారు. క్రిసిల్, ఐసిఆర్‌ఏ, కేర్, ఇండియన్ రేటింగ్స్ ద్వారా తమ దీర్ఘకాలిక రుణ కార్యక్రమం నిమిత్తం అత్యున్నతమైన ఏఏఏ/ స్టేబుల్ క్రెడిట్ రేటింగ్‌ను బజాజ్ ఫైనాన్స్ కలిగి ఉందన్నారు. క్రిసిల్, ఐసిఆర్‌ఏ, కేర్, ఇండియన్ రేటింగ్స్ ద్వారా తమ స్వల్ప కాలిక రుణ కార్యక్రమం నిమిత్తం ఏ1+ను, క్రిసిల్, ఐసిఆర్‌ఏల నుంచి తమ ఫిక్స్ డ్ డిపాజిట్స్ కార్యక్రమం నిమిత్తం ఏఏఏ(స్టేబుల్) రేటింగ్ ను కలిగి ఉందన్నారు.

ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో మా వినియోగదారులకు దీర్ఘకాలిక పొదుపు పరిష్కారాలను అందించడంపై దృష్టి కేంద్రీకరించామని తెలిపయ. ఫిక్స్ డ్ డిపాజిట్ల పోర్ట్ ఫోలియోలో వేగవంతమైన, గత రెండేళ్ళలో రెట్టింపైన వృద్ధి బజాజ్ ఫైనాన్స్ బ్రాండ్ మీద ఉందన్నారు. వినియోగదారుల నమ్మకాన్ని, డిజిటల్‌గా దేశవ్యాప్తంగా ఉన్న మా ఉనికి ద్వారా ఫిక్స్ డ్ డిపాజిట్ల బుకింగ్‌లో సౌలభ్యాన్ని ప్రతిఫలిస్తోందన్నారు.

నర్సీపట్నం తహశీల్దార్ రవికుమార్‌కు ఆకస్మిక బదిలీ

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సీపట్నం తహశీల్దార్ రవికుమార్‌కు ఆకస్మిక బదిలీ జరిగింది. ఈ నెల 21న తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రవికుమార్‌కు నాలుగు రోజుల వ్యవధిలో మునగపాక తహశీల్దార్‌గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి దేవి వ్రతం

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రావణమాసం పురస్కరించుకొని నర్సీపట్నంలోని రెండో శుక్రవారం ప్రతి ఇంటిలోనూ వరలక్ష్మిదేవి వ్రతం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పిండి వంటలు వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ముత్తైదువులు వ్రతాల ఆచరించారు. అమ్మవారికి బంగారు ప్రతిమ లేదా పసుపు కొమ్ముతో అమ్మవారికి అలంకరించి రకరకాల పువ్వులు పండ్లు నైవేద్యంగా పెట్టి శ్రావణి వరలక్ష్మి వ్రతం భక్తిశ్రద్ధలతో ఆచరించారు. దేవాలయాల్లో సామూహిక వ్రతాలు ఆచరించారు. నర్సీపట్నంలోని దుర్గామల్లేశ్వరి దేవాలయంతో పాటు పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

ఘనంగా వరలక్ష్మి దేవి వ్రతములు.. గోదాదేవి అమ్మా వారి అలంకరణ.. తిరువీధి సేవ

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నిజ శ్రావణమాసం వరలక్ష్మి వ్రతం మరియు రెండవ శుక్రవారం సందర్భంగా అనకాపల్లి

జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామం లో వేంచేసి యున్న శ్రీ కళ్ళి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ కు మరియు ఉత్సవమూర్తులకు నూతన వస్త్ర అలంకరణలు పూర్తి చేయడం జరిగింది. సాయంత్రం నాలుగున్నర గంటలకు శ్రీ గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులకు గ్రామ తిరువీధి

సేవ నిర్వహించడం కూడా జరుగుతుందని ఆలయం ప్రధాన అర్చకులు జి వరప్రసాదచార్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణమాచార్యులు శేషచార్యులు గోపాలచార్యులు తదితర అర్చకులు మరియు ఆలయం సిబ్బంది గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పూల మార్కెట్‌కు శ్రావణ శోభ

అమరావతి, ఆగస్టు 25: ఆషాఢం, అధిక శ్రావణమాసాలతో పూల రైతులు, వ్యాపారులు గత కొన్ని రోజులుగా అమ్మకాలు లేక నిరుత్సాహంతో ఉన్నారు. అయితే శ్రావణమాసం రావడంతో వివాహాది శుభకార్యాలు, వ్రతాలు, ప్రత్యేక అధికమవ్వడంతో ఈ పూల అమ్మకాలు జోరు అందుకున్నాయి. ముఖ్యంగా వరలక్ష్మి వ్రతం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక అంతరాష్ట్ర పూల మార్కెట్లో పెద్ద ఎత్తున అమ్మకాలు జరుగుతున్నాయి. వరలక్ష్మి వ్రతం సందర్భంగా మార్కెట్‌కు దూరప్రాంతాల నుంచి పూల కొనుగోలుదారులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అందుకు అనుగుణంగా ప్రస్తుతం ఇక్కడ పూలదిగుబడులు అంతగా లేనందున తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి టన్నుల కొలది బంతి, చామంతి, గులాబీ వంటి పూలను దిగుమతి చేసుకుంటున్నారు. ఉభయగోదావరి జిల్లాలతో పాటు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, బరిస్సా రాష్ట్రంలోని రాయగడ, తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా నుంచి కొనుగోలుదారులు తరలివచ్చి కావలసిన పూలను కొనుగోలు చేసి తీసుకెళ్లారు.

ఇతర రాష్ట్రాల నుంచి పూల దిగుమతులు చేసుకోవడం వల్ల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని చెప్పారు. ఇటీవల వచ్చిన వరదలకు లంక గ్రామాల్లో కొన్ని పూల తోటలు పాడైపోయాయి. కడియం మండలంతో పాటు కోనసీమ జిల్లాలో ఆలమూరు, ఆత్రేయపురం మండలాల్లో ఈ పూల సాగు అధికంగా ఉంటుంది. ఈ మూడు మండలాల్లోనే సుమారు 2,500 నుంచి 3 వేల ఎకరాల్లో వివిధ రకాల పూలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం లిల్లీ, మల్లి, జాజులు, కనకాంబరాలు, దేశవాళీ గులాబీలు మాత్రమే ఈ ప్రాంతాల్లో దిగుబడులు ఉన్నాయి. మిగిలిన పువ్వులు ఇతర రాష్ట్రాలు నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. కడియపులంక మార్కెట్ కేంద్రంగానే కొనుగోలు అమ్మకాలు జరుగుతుంటాయి.

కింగ్ కోబ్రా.. మంచంపైకెక్కి దిండు కింద దూరింది

రాజస్థాన్‌లోని కోటాలో ఒక పాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇది విని ప్రజలు ఆశ్చర్యపోయారు. ఒక వ్యక్తి నిద్రోస్తున్న దిండు కింద ఒక భారీ కింగ్ కోబ్రా దాక్కుని ఉంది. ఆ వ్యక్తి దిండును తొలగించిన వెంటనే ఆ భారీ కింగ్ కోబ్రా ఒక్కసారిగా పైకి లేచింది. దీంతో ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పాము పొడవు 5 అడుగుల కంటే ఎక్కువగా ఉంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సంఘటన అంతా కోటాలో ఉన్న భామాషా మండికి చెందినదిగా తెలిసింది. ఒక పాము అక్కడ ఇంట్లోకి ప్రవేశించి మంచం మీద వేసివున్న దిండు కింద దాక్కుంది. అక్కడి స్థానికులు నిద్రిలేచేందుకు వెళ్లి చూడగా దిండు కింద పాము ఉండడం చూసి షాక్‌కు గురయ్యారు. భయంతో అక్కడి నుంచి పారిపోయారు.

పడుకుందామని దిండును కాస్త పక్కకు తీయగానే భయంకర పాము పడగ విప్పి పైకి లేచి నిలబడింది అక్కడ స్థానికంగా పనిచేస్తున్న ఒక కార్మికుడు చెప్పాడు. పామును చూడగానే ఒక్కసారిగా ఊపిరి ఆగిపోయినంత పనైందని ఆ వ్యక్తి భయపడుతూ చెప్పాడు. ఎలాంటి ప్రమాదం జరగకపోవటంతో పీల్చుకున్నామని చెప్పారు. వెంటనే అక్కడి నుంచి బయలుదేరి బయటకు వచ్చి పాము పట్టే వ్యక్తికి ఫోన్ చేశారు.. ఫారెస్ట్ ఆఫీసర్ సహాయంతో పామును పట్టుకుని సురక్షితంగా అడవిలో వదిలేశారు.

ప్రస్తుతం వేడి, తేమ కారణంగా పాములు వాటి రంధ్రాల నుండి బయటకు వస్తున్నాయని స్నేక్ క్యాచర్ చెప్పారు. కొన్నిసార్లు ఇవి వేటను వెతుక్కుంటూ జనావాసాలకు వస్తుంటాయని చెప్పారు.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎందుకంటే కింగ్ కోబ్రా చాలా ప్రమాదకరమైన పాము. దీని కాటు నిమిషాల్లో వ్యక్తి మరణానికి దారి తీస్తుందని హెచ్చరించారు.

వైరల్ వీడియోలో పాము మంచం మీద సరదాగా దొర్లుతోంది. చుట్టూ చాలా మంది ఉన్నారు. కొంతసేపటికి ఒక స్నేక్ క్యాచర్ వచ్చాడు. చకచక్కంగా పామును బంధించి గోనె సంచులో వేసుకుని తీసుకెళ్లాడు. పాము ఎవరికీ హాని చేయకపోవడంతో అక్కడి స్థానికులంతా హమ్మాయ్యా అనుకున్నారు.

టాస్క్ గేమ్స్ పేరిట రూ.9 కోట్లకు టోకరా... ఇద్దరిని అరెస్ట్ చేసిన విశాఖ పోలీసులు

సైబర్ నేరగాళ్ల మోసాలకు విశాఖ పోలీసులు అడ్డుకట్ట వేశారు. టాస్క్ గేమ్స్ పేరిట ప్రలోభాలకు గురిచేసి మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు. దీనిపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ మీడియాకు వివరాలు తెలిపారు.

ఈ కేసుకు సంబంధించి ఇద్దరు సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశామని చెప్పారు. టాస్క్ గేమ్స్ పేరుతో ఈ సంవత్సరం రూ.9 కోట్లకు పైగా కాజేశారని వెల్లడించారు. నిందితులకు మలేషియా నుంచి ఆదేశాలు అందుతున్నట్టు గుర్తించామని పేర్కొన్నారు. "టాస్క్ గేమ్స్ పేరుతో మోసం చేస్తున్నట్టు తమకు ఫిర్యాదులు అందాయి. రివ్యూ రాస్తే రూ.150 ఇస్తామని తెలుత వల విసురుతారు. అనంతరం వారిని టెలిగ్రామ్ గ్రూప్‌లోకి తీసుకెళ్లి పెద్ద టాస్క్ ల పేరుతో మరింత ప్రలోభపెడతారు. రూ.2 వేలతో మొదలుపెట్టి లక్షల రూపాయలు కట్టించుకుంటారు. మార్చుకుంటున్నారు" అని వివరించారు.

'సారీ అమ్మా..' వైజాగ్‌లో మెడికల్ స్టూడెంట్ సూసైడ్ కలకలం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేరళకు చెందిన మెడికల్ విద్యార్థిని విశాఖపట్నంలో ఆత్మహత్య చేసుకుంది. లాడ్జి గదిలో ఉరి వేసుకుని యువతి మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. హోటల్ గదిలో సూసైడ్ నోట్ లభించింది. తన ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదంటూ సూసైట్ నోట్‌లో పేర్కొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

కేరళ రాష్ట్రం ఎలరిక్కర ప్రాంతానికి చెందిన రమేష్ కృష్ణ అనే యువతి.. వైనాలో ఎంబిబిఎస్ ఫోర్త్ ఇయర్ చదువుతోంది. సెలవుల కోసం స్వగ్రామానికి వచ్చింది. ఆ తర్వాత ఈనెల 13న ఇంటి నుంచి తిరుగు ప్రయాణమైంది. 18వ తేదీన విశాఖ చేరుకున్న ఆ మెడికో డాబా గార్డెన్స్ లోని లాడ్జి గదిలో అద్దెకు దిగింది.. ఆగస్టు 9వ తేదీన గది ఖాళీ చేసి వెళ్ళిపోయింది. మళ్లీ తిరిగి ఈనెల 24వ తేదీన విద్యార్థిని రమేష్ కృష్ణ అదే గదికి వచ్చింది. 24న చెక్ అవుట్ చేయాల్సి ఉన్న.. ఆమె గది నుంచి బయటకు రాకపోవడంతో లాడ్జి నిర్వహకులకు అనుమానం వచ్చింది. లోపల నుంచి గడియపెట్టి ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు లాడ్జి నిర్వాహకులు.

టూ టౌన్ పోలీసులు రంగంలోకి దిగి తలుపును విరగొట్టి లోపలికి వెళ్లారు. లాడ్జి గదిలో ఫ్యానుకు ఉడివేసుకుని వేలాడుతున్నట్టు కనిపించింది మెడికో. పక్కనే మలయాళం భాషలో పదాలను ఇంగ్లీషులో రాసిన సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 'తన చావుకు ఎవరూ కారణం కాదనీ.. సారీ అమ్మ'అంటూ ఆ సూసైడ్ లో ఉన్నట్టు టూ టౌన్ సిఐ తిరుమలరావు చెబుతున్నారు. అయితే మెడికో.. ఈ నెల 19న చెక్ అవుట్ చేసిన తర్వాత ఈనెల 23 వరకు ఎక్కడికీ వెళ్లిందని పోలీసులు ఆరాతిస్తున్నారు. కుటుంబ సభ్యులు వచ్చాక వారిని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి అమ్మవారి వ్రతాలు

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని యలమంచిలి, రాంబిల్లి మండల కేంద్రాలతో పాటుగా ఆయా గ్రామాల్లో ఉన్న అమ్మవారి ఆలయాలలో ఆలాగే ఇళ్లలో మహిళలు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. యలమంచిలి మండలంలో కృష్ణాపురం గ్రామంలో కొలువైయున్న వరలక్ష్మి అమ్మవారికి వ్రతాలు చేయించుకునేందుకు భక్తులు బారులు తీరారు. రాంబిల్లి మండలంలో పంచదార్ల శివాలయం,విఘ్నేశ్వరుని ఆలయాలలో దిమిలి, కొప్పు గుంటపాలెం, పంచదార్ల, వెలుచూరు, మామిడివాడ తదితర గ్రామాల ఆలయాలలో నియమ నిష్టలతో మహిళలు వరలక్ష్మీ వ్రతాలను దీక్షగా చేపట్టారు. వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, తమ పిల్లా పాపలను చల్లగా చూడాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల పూజారులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మళ్ల సురేంద్ర జన్మదిన వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ మళ్ల సురేంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం రింగురోడ్డులోని సెంటెకోట కన్వెన్షన్ హాల్లో జరిగిన సురేంద్ర జన్మదిన వేడుకలకు శాసనసభ్యులు మాజీ మంత్రి, గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని సురేంద్ర ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు అభిమానుల కేరింతల మధ్య సురేంద్ర చేత మాజీ మంత్రి గంటా కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేసే నాయకుడు సురేంద్ర అని కొనియాడారు.

సినీ నటుడు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ సినీ పరిశ్రమలో నాగార్జున అభిమానిగా సుపరిచితుడు అని, సినీ ప్రముఖులతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ ఉంటాడని, లాఫింగ్ క్లబ్ అధ్యక్షునిగా అనేక కార్యక్రమాల నిర్వహించి ప్రజల అభిమానాన్ని పొందారున్నారు నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి సురేంద్రకు పుష్పగుచ్చాలు, పూలమాలలు అందించి, దుశ్శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవి, దువ్వారపు శ్రీనివాసరావు, పిర్లమి స్వచ్ఛందసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, మాడుగుల టీడీపీ నేత పైలా ప్రసాదరావు, , టీడీపీ నేతలు కాయల మురళి, , బొడ్డపు ప్రసాద్, పోలారపు శ్రీనాథ, ఆళ్ల రామచంద్రరావు, విజయరామరాజుపేట గ్రామకమిటీ, సోదరసంక్షేమ సమితి, శ్రీ గౌరీ సంఘం పాలకవర్గ సభ్యులు, గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సురేంద్ర మిత్రమండలి సభ్యులు, గొల్ల వాసు, వైభవ్ బుజ్జి, దాడి జగన్, సబ్బవరపు గణేష్, బోడి వెంకటరావు, పాలిమేర నాయుడు, కాంగ్రేసుల సత్యనారాయణ (ఎన్ఎస్ ఐ) వేగి కృష్ణ, కొణతాల రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీదేవి వ్రతాలు నిర్వహించిన మహిళలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించే లక్ష్మీదేవిని శ్రావణమాసం రెండవ శుక్రవారం మహిళలు ఎంతో భక్తి భావంతో అమ్మవారిని ప్రసన్నం చేసుకునేందుకు భక్తి శ్రద్ధలతో లక్ష్మీ అష్టకం జపిస్తూ వరలక్ష్మి దేవి వ్రతాలను నిర్వహించారు. శుక్రవారం ఉదయాన్నే అమ్మవారి కి ప్రీతిపాత్రమైన పిండి వంటలు, కొబ్బరికాయ అరటిపండు వంటి పలు రకాలు పళ్ళను అమ్మవారికి నైవేద్యంగా అమ్మవారిని సమర్పించి పూజ చేశారు. అనంతరం పట్టణంలోని దేవాలయాల ను దర్శించుకుని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు సమర్పించారు. పట్టణంలోని ఆలయాలని మహిళ భక్తుల తాకిడితో కళ కళ లాడాయి.గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గ ఆలయం లో శ్రావణ మాసం వరలక్ష్మీ పూజ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పర్య వేక్షణలో అమ్మవారి ని మహాలక్ష్మీదేవి అలంకరణ చేశారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, పాలిమేర శ్రీను, పెంటకోట శ్రీనివాస రావు, దాడి అప్పలనాయుడు, పెంట కోట లక్ష్మీనారాయణ, సూరిశెట్టి హృదయ్ నాయుడు,ఉత్సవ కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు గవరపాలెం శ్రీ సూకంబిక అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ దేవి పూజ సందర్భంగా ఆలయ మండ పంలో ఉచిత విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, పాలిమేర శ్రీను, పెంటకోట శ్రీనివాస రావు, దాడి అప్పలనాయుడు, పెంట కోట లక్ష్మీనారాయణ, సూరిశెట్టి హృదయ్ నాయుడు,ఉత్సవ కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు. గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, మాజీ చైర్మన్ పెంటకోట సుబ్రహ్మణ్యం, ఆలయ ఉపాధ్యక్షుడు పెంటకోట మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని దేవాలయాలన్నీ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

వెనుకబడిన కులాలకు వెన్నుముక బీసీ మండల్

పరవాడ, (విశాఖ సమాచారమ్): భారత రాజ్యాంగములో ఓబీసీ ల గురించి పోరాడిన యోధుడు బీసీ మండల్ 105 వ జన్మదిన0 పురస్కరించుకొని శుక్రవారం అనకాపల్లి జిల్లా పరవాడలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయములో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గిడుగు రుద్రరాజు, రాష్ట్ర ఓబీసీ చైర్మన్ మూలవెంకటరావు, రాష్ట్ర ఓబీసీ సెల్ సెక్రటరీ లు సలహాను అనుసరించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆర్ ఆర్ నాయుడు మరియు కార్యకర్తలు.బీసీ మండల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఓం శ్రీ గణపతయే నమః

ఓం శ్రీ గాయత్రై నమః

ఓం శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః

అఖిల బ్రాహ్మణ సమాజాభివృద్ధి సంస్థ

BHEL, HYDERABAD-32

శ్రావణ పౌర్ణమి ఉత్సవము

గురువారము, తేది-31-08-2023

ఉపవీతులైన బ్రాహ్మణ బంధుమిత్రులకు శుభాహ్వానము

పరమ పవిత్రమైన శ్రావణ పౌర్ణమి సందర్భంగా లోక కళ్యాణార్థము మన సంస్థ గోశాల ప్రాంగణమందు తలపెట్టిన, మరియు మనకు అత్యంతవసరమైన ఈ ఉత్సవమునకు బ్రాహ్మణ బంధుమిత్రులందరు తమతమ పుత్రులతో, మనుమలతో మరియు అల్లుళ్ల తో కలిసి వచ్చి, గో బ్రాహ్మణ గురు చరణ సన్నిధౌ అని సంకల్పించుకుంటూ... ఈ క్రింద పేర్కొనబడిన.....

1.సామూహిక ప్రాత: సంధ్యావందనము @06-15 am

2.గోపూజ, సామూహిక నూతన యజ్ఞోపవీత ధారణ @07-15 am

3. సామూహిక గాయత్రీ జపము @08-00 am

4. అల్పాహార వితరణ @09-00 am, తదుపరి వందన సమర్పణము

కార్యక్రమములలో పాల్గొని లోకపావని ఆ గాయత్రీ మాత శుభాశీస్సులు పొంది మరియు లోక కల్యాణము నకు తమ వంతు గా సహకరించవలసినవి గా కోరడమైనది.

శ్రీశ్రీశ్రీ
మంగళమ్ మహాత్

M V Sastry (President) 94901 67878

GVS Murthy (Gen. Secretary) 94403 60089

.....సంప్రదించవలసిన అనుసంధానకర్తలు.....

శ్రీ మోహన్ రావు -98496 92721

శ్రీ బాబు రావు - 99892 83660

(ప్రవేశము ఉచితము)

చంద్రయాన్ 3లో భాగం పంచుకున్న విశాఖ వాసి వినయ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చంద్రయాన్ 3లో Ka-Band రాడార్ అల్టిమేటర్ అనే పవర్ సప్లై డిజైన్ చేసిన అయ్యగారి వినయ్‌కుమార్ పదవ తరగతి వరకు ప్రహ్లాదపురంలోని బాపూ విద్యానికేతన్‌లో చదివి తరువాత VITS ఆనంద పురంలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఆంధ్రాయాని వర్శిటీలో ఎంటెక్ పూర్తి చేశాక ఎన్‌ఐస్‌టిఎల్ విశాఖపట్నంలో జూనియర్ ఫెలో స్కాలర్‌గా చేరారు. ఇస్రో వారు అహ్మదాబాద్‌లో నిర్వహించిన పరీక్షలో మొదటి ర్యాంకరుగా నిలిచి బెంగళూరులోని ఇస్రో హెడ్ ఆఫీస్‌లో సైంటిఫిక్ డి ఆఫీసర్‌గా ఉద్యోగం నిర్వహిస్తున్నారు.

చంద్రయాన్ 3లో వినయ్‌కుమార్ ఒక భాగం కావడం తమకేంతో గర్వంగా ఉందని ఆయన తల్లిదండ్రులు అయ్యగారి శివప్రసాద్, శేష భవాని, భార్య అనూష, కుమార్తె సహ్రి, స్నేహితులు, బంధువులు తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు.

Supported by:

संस्कृति मंत्रालय MINISTRY OF CULTURE | ICCR | Odia Language Literature & Culture Department Govt of Odisha | Department of Language & Culture Government of Telangana | संगीत नाटक अकादेमी Sangeet Natak Akademi

One of the World's Popular Dance Festival

15th - 17th September,2023 . At 6.30 PM
at Kalabharathi AC Auditorium, Visakhpatnam, AP, India.

15 TH ALL INDIA DANCE FESTIVAL

15th September 2023

Padma Shri Awardees Nalini & Kamalini	Kathak	New Delhi
Naatyasri Geeta Narayan Sudagani	Kuchipudi	Andhra Pradesh
Mayurbanj Chhau	Chhau	Jharkhand
Tenneti Sravani	Kuchipudi	UAE
Sree Mudra Kala Gurukulam	Mohiniattam	Kerala

16th September 2023

SNA Awardee Kala Krishna	Perini Nrithyam	Telangana
Dr Uma Rele & Nalanda Group	Santavaani	Maharashtra
Naatyasri Roopa Kiran	Kuchipudi	Hong Kong
Nandita Banerjee & Group	Chitrangada Dance Drama	West Bengal
Nrutya Mayuri & Group	Sambalpuri Folk Dance	Odisha
Tejasri Bathina	Kuchipudi	Andhra Pradesh

17th September 2023

Sangeet Natak Akademy Awardee Kala Krishna	Andhra Natyam	Telangana
Acharya Choodamani Roja Kannan & Group	Bharatanatyam	Tamilnadu
Sathyabhama Awardee Chithra Sukumaran	Mohiniattam	Kerala
Kranthi Kuchipudi Natyalaya & Group	Chandalika Dance Drama	Telangana

ALL ARE WELCOME

ORGANISED BY : NATARAJ MUSIC & DANCE ACADEMY REGD.
AN ISO 9001:2015 CERTIFIED
(IN THE SERVICE OF INDIAN ARTS & CULTURE)
MEMBER OF INTERNATIONAL DANCE COUNCIL UNESCO
SEETHAMMADHARA, VISAKHAPATNAM, A.P., INDIA
MOBILE : +91 98481 37445

శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠము - పిఠాపురం

డా. ఉమర్ అలీషా
ప్రస్తుత నవమ పీఠాధిపతి

అవతారి హుస్సేన్ షా
సప్తమ పీఠాధిపతి

అవతారి హుస్సేన్ షా స్వామి 118వ జన్మ దినోత్సవ సభ

ఆహ్వానం

ది.09.09.2023 శనివారం ఉదయం 9 గం.లకు నూతన ఆశ్రమ ప్రాంగణంలో

డా. ఉమర్ అలీషా స్వామి, నవమ పీఠాధిపతి

వారి అధ్యక్షతన సభ నిర్వహించబడును

సంగీత విభావరి , జ్యోతి ప్రజ్వలన అనంతరం విశ్వ ప్రార్థన తో సభ ప్రారంభం అవుతుంది .

తాత్విక బాల వికాస్ బాల బాలిక ప్రసంగాలు, అతిధుల ప్రసంగాలు, స్వామి వారి అనుగ్రహ భాషణ అనంతరం దర్శనాలు నూతన సభ్యులకు "మహా మంత్రోపదేశం" ఇవ్వబడును

అతిధుల చేతుల మీదుగా "ఉమర్ అలీషా రూరల్ దవలప్మెంట్ ట్రస్ట్" ద్వారా సేవా కార్యక్రమములు , "ఉమర్ అలీషా గ్రంథ మండలి" ద్వారా గ్రంథాల ఆవిష్కరణ నిర్వహించబడును.

కావున ఈ మహోన్నత పుణ్యకాలంలో సభా సభ్యులు 8.30 గం.లకే సభా ప్రాంగణం చేరుకొని సంగీత విభావరి కార్యక్రమాన్ని ఆస్వాదించి, ప్రార్థనలో పాల్గొని పీఠాధిపతుల ఆశీస్సులు పొందవలసినదిగా విజ్ఞప్తి

మరింత సమాచారం కొరకు వీక్షించండి:
http://www.sriviswaviznanspiritual.org
http://www.uardt.org
Sathguru Tatvam - Youtube Video Channel/ sathgurutatvam
Facebook : https://www.facebook.com/svvvap1472
Instagram : https://www.instagram.com/svvvap1472
Twitter : https://twitter.com/svvvap1472

ఇట్లు
పేరూరి సూరిబాబు,
పీఠం కన్వీనర్
9848921799

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776